భారతి సచిత్ర మాసపత్రిక
* చందా వివరములు *
సంవత్సరం చందా ... 12 0 0
అర సంవత్సర చందా ... 6 0 0
విడిప్రతి ... 1 0 0
మేనేజరు, భారతి, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

300924

చందా వివరములు
ఆంధ్ర దిన పత్రిక
(ఆదివారపు సంచికతో సహా)
రూ. అ. పై.
సంవత్సర చందా ... 26 0 0
అర్ధ సంవత్సర చందా ... 13 8 0
మూడు నెలలకు చందా ... 6 12 0
నెల చందా ... 2 4 0
విడిప్రతి ఆదివారం 2 అణాలు, ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 301 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 4-2-1957 Reg. No. M. 1118 4 పేజీలు 1 అణా

తెలంగాణా ప్రాంతంలో గ్రామాభివృద్ధి కార్యక్రమ సంఘాల నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 1: రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రకారం జరగవలసిన గ్రామాభివృద్ధి పథకాలను అమలు జరిపే కృషిలో సహాయపడేందుకు, తెలంగాణా ప్రాంతంలో ప్రణాళికలు, అభివృద్ధి సంఘాలను వెంటనే ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఏర్పాటయిన తేదీనుంచీ 30-6-59 వరకూ ఈ సంఘాలు పదవిలో వుంటవి. పూర్వ ఆంధ్రరాష్ట్ర ప్రాంతంలో ఇటువంటి సంఘాలను ఇదివరకే ఏర్పాటు చేశారు.

పంచాయతీలున్న గ్రామాలలో ఈ క్రిందివారిని సభ్యులుగా గ్రామాల అభివృద్ధి సంఘాలను ఏర్పాటు చేస్తారు. పంచాయతీ సభ్యులు, పోలీస్ పటేల్, మారిపటేల్, పత్వారీ, జాతీయవికాస కార్యక్రమాలూ, లేదా సమాజాభివృద్ధి కార్యక్రమాలు అమలుజరిగే గ్రామమయితే గ్రామీణ కార్యకర్త.పంచాయతీ సభ్యులలో హరిజన ప్రతినిధి, లేకపోతే విడిగా హరిజన ప్రతినిధి ఒకరిని ఈ సంఘంలో సభ్యునుగా తీసుకోవాలి.

పోతే పంచాయతీలు లేని గ్రామాలలో తహసిల్దారు లేదా అభివృద్ధి శాఖ అధికారి అయిదుగురికి మించకుండా క్రింది సభ్యులను నియమించాలి. పోలీసుపటేల్, మారిపటేల్, పత్వారీ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరిగే గ్రామమయితే గ్రామీణ కార్యకర్త, హరిజన ప్రతినిధికూడా ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు.

పంచాయతీలున్న గ్రామాలలోనూ, లేని గ్రామాలలోనూ కూడా ఈ క్రింది వారిని ప్రణాళికలూ, అభివృద్ధి సంఘాలలో సభ్యులుగా చేర్చుకుంటారు:

గ్రామంలోని రైతులనుంచి ఒక ప్రతినిధి; గ్రామీణ వృత్తులవారినుంచి ఒక ప్రతినిధి; గ్రామంలోని సహకార సంస్థలతరఫున ఒక ప్రతినిధి; వ్యవసాయశాఖ ఏర్పాటుచేసిన సంస్థలనుంచి ఒక ప్రతినిధి; గ్రామ వ్యవసాయదారుల సంఘంనుంచి ఒక ప్రతినిధి; ప్రవీణుడయిన ప్రాథమికోపాధ్యాయుడు.

గ్రామపంచాయతీ అధ్యక్షుడు—అధ్యక్షుడు లేకపోతే ఆయన చేయవలసినపని చేసే హక్కుగల వ్యక్తి పంచాయతీలున్న గ్రామాల ప్రణాళికలూ, అభివృద్ధి సంఘాల అధ్యక్షుడుగా వ్యవహరిస్తాడు. పంచాయతీ లేని గ్రామంలోని ప్రణాళికలూ, అభివృద్ధి సంఘం సభ్యులే తమ సంఘం అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటారు. సంఘసభ్యుల సంఖ్య 20కి మించరాదు; వీలైనంత తరుచుగా, కనీసం నెలకొక సారయినా ఈ సంఘాలు సమావేశం కావాలి.

సంఘాలు చేసే పని

రెండవ పంచవర్ష ప్రణాళిక ననుసరించి గ్రామాలలో జరగవలసిన అభివృద్ధి పథకాలను అమలుజరిపే కృషిలో ఈ సంఘాలు సహాయపడవి. స్థానిక సమస్యలను ఈ సంఘాలు జిల్లా ప్రణాళికలూ, అభివృద్ధి సంఘాలకు తెలియచేస్తవి. ఆయా కార్యక్రమాలను అమలుజరిపేందుకు ఆయా ప్రాంతాలలో లభించే వస్తుసంపద, ఆయాపనుల అవసరాలూ తెలితెర వ్యవహారాలను జిల్లా ప్రణాళికలూ, అభివృద్ధి సంఘాలు పరిశీలించి, స్థానిక ప్రజల సహకారాన్ని కలుపుకు రావాలనే సంగతి దృష్టిలో పెట్టుకుని తెదను గుణమైన కార్యక్రమాలను తయారు చేస్తవి.

గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు ప్రజల సహకార సుమృత్తులను కలుపుకు వచ్చే అవకాశం ఉంటుంది కనుక ఇటువంటి వాటికి రెండవ పంచవర్ష ప్రణాళికలో ప్లానింగ్ కమిషన్ స్పష్టంగా కొంత అవకాశం చూపించింది. ఇటువంటి పనులలో వేటివేటికి స్థానికుల సహకారం లభించి లక్ష్యాల సాధనకు తోడ్పడే అవకాశం ఉన్నదీ గ్రామీణ ప్రణాళికలూ అభివృద్ధి సంఘాల కనిపెట్టి అందుకు సంబంధించిన అధికారులకు నివేదిక చేస్తవి. ఆయా కార్యక్రమాలలో బిడవకుండా ప్రజలసహకారం లభించేందుకు ఆయా అధికారులు సహాయపడతారు.

నూర్పిళ్ళ రోజులలో ఆయా పంటలు ఎంతెంత పండినదీ అంచనా కట్టేపనీ, అంతవరకూ సాగయిన భూమిని లెక్కచేసి ఇంకా కొత్తభూమి సాగులోకి తీసుకువచ్చే ఏర్పాట్లు చేసే పనీ కూడా ఈ సంఘాలకు అప్పగిస్తారు.

పంటలు ఇప్పటికంటే ఎక్కువగా పండించే కృషిని ప్రోత్సహించడానికి వీలుగా ఆయా ప్రాంతాలలో అమలులో ఉంటున్న వ్యవసాయ పద్ధతులను యీ సంఘాలు తెలుసుకుని పంటల పోటీలవంటి వాటిద్వారా ఇంకా యెక్కువ పంటలు పండించేందుకు రైతులను ప్రోత్సహించాలి. గ్రామాలలోని వృత్తుల వారికి ముడిసరుకు బాగా సప్లయి చేయించాలి; సమాజాని కంతటికీ ఉపయోగపడే పనులలో స్థానిక ప్రజలు వారంతట వారు వచ్చి పనిచేసేటు ఈ సంఘాలు చూడాలి.

ఆర్థికమంత్రి కార్యక్రమం

హైదరాబాదు, ఫిబ్రవరి 2: ఆర్థిక మంత్రి శ్రీ కళా వెంకటరావు ఈనెల 4-వ వరంగల్లుజిల్లా 9-వ తేదీన ఇక్కడికి తిరిగి వస్తారు.

నాసర్‌కు అమెరికా ఆహ్వానం?

సౌవూద్‌తో చర్చల పిమ్మట వైఖరిలో మార్పు

కైరో, ఫిబ్రవరి 2: ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను అమెరికా ఆహ్వానించటం సంభవమని, ఈజిప్టు వార్తాపత్రిక అల్ అరామ్ ప్రకటించింది.

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, సౌదీ ఆరేబియారాజు శ్రీ సౌవూద్‌ల చర్చల ఫలితంగా, ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్ పట్ల అమెరికా ప్రభుత్వం, తన వైఖరికటి వైఖరిని మార్చుకున్నదని యీ పత్రిక వ్రాసింది.

శ్రీ నాసర్‌ను తమకు అనుకూలంగా త్రిప్పుకొని, అమెరికా, ఈజిప్టు సంబంధాలను యథాతథం చేయగల విధానాన్ని అమెరికా యిప్పుడు పరిశీలిస్తున్నది.

ఈ విషయంలో శ్రీ సౌవూద్ రాజు ప్రముఖపాత్రను నిర్వహించారని గూడా అల్ అరామ్ తెలియజేసింది.

శ్రీ సౌవూద్, అమెరికానుంచి తిరిగి రాగానే, అరబ్ రాజ్యాల సమావేశానికి ఏర్పాట్లు జరుగుతాయనీ, యీ సమావేశంలో శ్రీయుతులు నాసర్, [illegible] రాజు శ్రీ [illegible] అధ్యక్షుడు శ్రీ [illegible]ంటారనీ అభిజ్ఞులు చెబుతారు.

వృద్ధి కార్యక్రమాలకు కేంద్రంవద్ద ఋణం

ముచ్చకోక తప్పదని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రకటన

చాగలమర్రి, ఫిబ్రవరి 2: కొత్తపన్నులు విధించాలంటే వాటిని రైతులమీద విధించక తప్పదని, ఆనాడు రైతులకు పేదలకు భారం అధికం అవుతుందనీ సూచిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకుగాకు కేంద్రప్రభుత్వంవద్ద ఋణాలు సేకరించడమే తనకు సమ్మతమైన మార్గమని రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

నిన్న ఇక్కడ జరిగిన వ్యవసాయ పరిశోధన కేంద్ర స్వర్ణోత్సవానికి అధ్యక్షత వహించిన సందర్భంలో ఆయన పైవిధంగా చెప్పారు.

అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఆదాయం పెంపొందించుకొనక తప్పదు. ధనికవర్గాలమీద ఆధికంగా పన్నులవేసే అవకాశం రాష్ట్రప్రభుత్వాలకు లేదు. తతిర్మా వర్గాల మీద పన్నులభారం హెచ్చడం తనకు ఇష్టం లేదని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

కర్నూలువద్ద తుంగభద్రానదిమీద వంతెన నిర్మించడానికి కేంద్రప్రభుత్వం చేసిన తరువాత శ్రీ సంజీవరెడ్డి చాగలమర్రికి వచ్చారు.

కర్నూలులో వైద్యకళాశాల స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం జరిపిన నిర్ణయం గురించి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఆర్థికశాఖాధికారి సహాయం చేయ భారతప్రభుత్వం నిరాకరించిందని అన్నారు. అయినా వైద్యకళాశాల నెలకొల్పే సంకల్పాన్ని రాష్ట్రప్రభుత్వం విరమించ దలచుకొనలేదని ఆయన స్పష్టపరచారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా అది నెలకొల్పడం జరిగి తీరుతుంది అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రజలు ప్రభుత్వంతో సహకరించి కృషి చేయాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి పేరుకు కనీసం రెండు ఎకరాలు పారుపుచేసే, 'నేచురల్ సేవింగ్స్' ద్వారా ప్రభుత్వానికి అందచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రానున్న ఎన్నికలలో కాంగ్రెసును బలపరచి, ప్రధానమంత్రి పండిత నెహ్రూ కృషికి తోడ్పడమని శ్రీ సంజీవరెడ్డి ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

తరువాత ముఖ్యమంత్రి వ్యవసాయ ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం చేశారు.

సమితిదళాల ప్రతిపత్తి

కైరో, ఫిబ్రవరి 2: సమితిదళ ప్రతిపత్తిని గురించిన ఒప్పందంపై ఈజిప్టు, సమితి కొద్దిరోజులలో సంతకాలు చేస్తాయని, సమితివర్గాలద్వారా తెలుస్తోంది.

ఈఒప్పందంపై సమితిన్యాయశాస్త్రసలహాదారు శ్రీ కాన్‌స్టాంటిన్, ఈజిప్టు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ పత్తా హుస్సేన్‌లు సంతకాలుచేసినసమితికార్యదర్శి హామర్ షెల్డ్, ఈజిప్టు విదేశాంగ మంత్రి డాక్టర్ ఫౌజీల సంతకాల నిమిత్తం సంపుతారు.

స్వరక్షణకు సమితిదళాల కాల్పులు

స్వరక్షణకోసం సినాయ్ హద్దులలోని సమితిదళాలు కాల్పులు జరపవన్నువని, సమితి సైనికాధికారులు తిరిగి ఈ తీర్మాన జారీచేశారు.

నిన్నరాత్రి ఇజ్రేల్ సైన్యాల దన్నయూలంగా తిరిగి ఈ తీర్మాన్ను జారీ చేయవలసి వచ్చింది.

ఆయుధ నిర్మాణం

అమెరికా పద్ధతులను బ్రిటన్‌కు తెలపవచ్చు

వాషింగ్టన్, ఫిబ్రవరి 2: బ్రిటన్, కొన్ని అమెరికా ఆయుధాల నిర్మాణ విధానాలను పరిగ్రహించే అవకాశం ఉన్నదని, వారంరోజులు చర్చలు జరిపిన పిమ్మట అమెరికా, బ్రిటన్ దేశాల రక్షణమంత్రులు ఇవాళ సమిష్టిగా ఒకప్రకటన చేస్తూ తెలియజేశారు.

ఉభయ ప్రభుత్వాలు ఈ అంశాన్ని యింకా పరిశీలిస్తున్నాయి. సైన్యాలను అన్ని సమయాల్లోను సర్వసన్నద్ధంగా ఉంచే అంశానికి ప్రాముఖ్యం ఇవ్వాలని బ్రిటన్ రక్షణమంత్రి శ్రీ డంకన్ శాండీస్, అమెరికా రక్షణమంత్రి ఛార్లెస్ విల్సన్ అంగీకరించారు.

శ్రీ డంకన్, అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డలెస్‌నుగూడా కలుసుకుని అంతర్జాతీయ సైనిక ప్రణాళికలను చర్చించారు.

నెహ్రూలు కాదు; ప్రజల దీక్ష కావాలి

బౌరంగబాద్, ఫిబ్రవరి 3: "దేశపునర్నిర్మాణం అనే మహత్తర కార్యంలో మనం మునిగి ఉన్నాం. ఈ కార్యం ఒక జవహర్‌లాల్‌గాని, ఇద్దరు, ముగ్గురు జవహర్‌లాలులుగాని చేయలేరు. ఇందుకు కోట్లాది ప్రజల దీక్ష అవసరం" అని శ్రీ నెహ్రూ ఇక్కడ ఒక బహిరంగసభలో అన్నారు.

నెహ్రూ తరవాత ఎవరు అనే విషయాన్ని ప్రస్తావించి ఇలా అన్నారు.

"మరి కొంతకాలంపాటు పని చేయడానికి మీ ఎదుట జవహర్‌లాల్ ఉండగా ఈ ప్రశ్న అవసరం ఏముంది? నా తరువాత, నేను చేసే పనిని నిర్వహించడానికి ఒకరికి శిక్షణ ఈయాలని భావిస్తే, కోట్లాది ప్రజలకు నేను చేసే పనిని బోధించవలసి ఉంది"

ఎల్లోరా గుహలను చూసిన అనంతరం, లేడీ మౌంట్‌బాట్‌న్‌తో శ్రీ నెహ్రూ ఈఉదయం 10-50 గంటలకు ఇక్కడినుండి ఢిల్లీకి విమానంలో బయలుదేరి వెళ్ళారు.

ఢిల్లీ విద్యార్థులపై పోలీసుల బాష్పవాయు ప్రయోగం

పాకిస్తాన్ ప్రతినిధి కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శనలు; హర్తాళ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: పాకిస్తాన్‌లో జరుగుతున్న భారతీయ వ్యతిరేక ప్రదర్శనలు, సభలపట్ల నిరసనగా ఇక్కడ పాకిస్తాన్ రాయబారి కార్యాలయం ఎదుట ఢిల్లీ విద్యార్థులు ప్రదర్శనలు చేయగా, గుంపులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

విద్యార్థులు రాళ్ళు రువ్వినందున పోలీసు సూపరింటెండెంటులో సహా పదకొండుమంది పోలీసులకు చిన్నచిన్న గాయాలు తగిలినవి. దాదాపు ముప్పయి మందిని అరెస్టు చేశారు.

ప్రదర్శన జరిపినవారు పోలీసులపై రాళ్లు రువ్వి, పాకిస్తాన్ రాయబారి కార్యాలయంలోకి వెళ్లేదోవలో పోలీసులు ఏర్పాటు చేసిన "నిషిద్ధహద్దు"ను దాటిపోవడానికి యత్నించగా, పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

అఖిల భారత విద్యార్థి కాంగ్రెసు ఆదేశానుసారం నాలుగువేల మంది-వీరిలో ఎక్కువమంది "బడిపిల్లలు" -నినాదాలతో, పాకిస్తాన్ ప్రధాని శ్రీ సుహ్రావర్దీ, విదేశాంగమంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్‌ల అరడజను బొమ్మలు పట్టుకుని పాకిస్తాన్ రాయబారికార్యాలయం వద్దకు వెళ్లారు. పాకిస్తాన్ రాయబారి కార్యాలయంలోకి వెళ్లేదోవలో వారిని పోలీసులు ఆపివేశారు. అయినా ప్రదర్శకులు నినాదాలు చేస్తూ బొమ్మలను తగలపెట్టారు. పోలీసులు ఎంతో చెప్పినా వినకపోవడంవల్ల అయిదు బుల్లి బాష్పవాయువును విసిరారు. అంతటితో జనం చెదిరిపోయినారు.

మళ్ళీ అరగంట తరువాత పాకిస్తాన్ ప్రధానిబొమ్మను నల్లగుడ్డతో పట్టుకుని పాకిస్తాన్ రాయబారి కార్యాలయం ఎదుటకి ప్రదర్శకులువెళ్ళి భూమ్యాకాశాలను బద్దలుచేసేటట్టు నినాదాలు చేస్తూ దానిని కాల్చివేశారు. అంతటితో ఆగక మళ్ళీ రాళ్ళురువ్వనారంభించేటప్పటికి పోలీసులు రెండుబుల్లి బాష్పవాయువును విసిరారు.

ఆ కార్యాలయానికి కొంచెం దూరంలో విద్యార్థులు సభచేయగా "కాశ్మీరు భారతదేశానిది" అనే నినాదాలతో ఈ తత్తరగా త్వేసని వారిసంఘానికి చెందిన వందమంది కార్మికులు ఎర్ర జెండాలతోవచ్చి సభలోకలిశారు. అంతా మూడుగంటల సందర్భగోళం తరువాత ప్రదర్శనలో పాల్గొన్నవారందరూ వెళ్ళిపోయారు.

విద్యార్థుల హర్తాళ్

ఈ ప్రదర్శన ఇట్లాజరుగుతూండగా సుమారు 40 మంది విద్యార్థులు పాకిస్తాన్ రాయబారి నివాసం ఎదుట చేరి నినాదాలుచేశారు. పాకిస్తాన్ రాయబారి ప్రస్తుతం బొంబాయిలో ఉన్నారు.

అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు ఆదేశానుసారం వేలాదివిద్యార్థులు నేడు హర్తాళ్ చేశారు.

కళాశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు రాత్రి జాతీయపతాకలతో, టార్చిలైట్లతో వీధులలో తిరిగారు.

"కాశ్మీరు భవిష్యత్తు భారతదేశంపై ఆధారపడిఉన్నది," "నాయకులను అవమానిస్తే సహించేదిలేదు" అనే నినాదాలున్న అట్టలుపట్టుకుని నినాదాలు చేశారు. కొందరువిద్యార్థులు ఆతరువాత పాకిస్తాన్ రాయబారి నివాసం ఎదుట చేరి అరగంటలసేపు ప్రదర్శనజరిపి వెళ్ళారు. ఆభవనం ఎదుట 200 మంది పోలీసుల కాపలా ఏర్పాటయింది.

కాశ్మీరు వ్యవహారంలో నెహ్రూ విధానం

హైదరాబాదు విద్యార్థుల ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 2: ప్రధాని నెహ్రూ విధానాలపట్ల పూర్తివిశ్వాసం ప్రకటిస్తూ, కాశ్మీరు సమస్య కారణంగా క్లిష్ట పరిస్థితి ఏమైనా ఉత్పన్నమైతే, కాశ్మీరు రక్షణకు ప్రాణాలు తెగించి భారతీయ విద్యార్థులందరూ పోరాడగలరని స్పష్టీకరిస్తూ, హైదరాబాదు, నిజాంరాష్ట్రం జంటనగరాల విద్యార్థులు తీర్మానించారు.

భారతీయ నాయకుల బొమ్మలపై పాకిస్తానులో ఇటీవల విద్యార్థులు చేసిన అత్యాచారాలకు నిరసనగా హైదరాబాదు, సికిందరాబాదుజంటనగరాలలోని కళాశాలలు, ఉన్నత పాఠశాలలకు చెందినసుమారు 4 వేలమంది విద్యార్థులు నేడు హర్తాళ్ చేశారు.

అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు ఆదేశానుసారం, ఇక్కడ జరిగిన సమ్మెలో ఇది రెండవది.

"నెహ్రూ జిందాబాద్" "కృష్ణ

(3వ పేజీ 3వ కాలం చూడుడు)

ఇజ్రేల్-ఈజిప్టుసరిహద్దులలో అంతర్జాతీయ సైన్యం

నిలపరించాలని సమితి తీర్మానం: ఉపసంహరణపై ఆరోపారి ఆదేశం

కైరో అధికారానికి లోబడి వ్యవహరించాలని ఈజిప్ట్ వాదం

న్యూయార్కు, ఫిబ్రవరి 3: సినాయ్ ఎడారినుండి ఇజ్రేల్ తక్షణమే వైదొలగాలనీ సరిహద్దులలో సమితి దళాలను ఉంచాలనీ, భారత, అమెరికా మొదలైన ఏడుదేశాలు ప్రతిపాదించిన రెండు తీర్మానాలను సమితి సర్వసభ్యసమావేశం ఇవాళ ఆమోదించింది.

ఇజ్రేల్ సైన్యాల ఉపసంహరణకు సంబంధించిన తీర్మానానికి అనుకూలంగా 74 వోట్లు వ్యతిరేకంగా రెండు వోట్లు వచ్చాయి. లక్సెంబర్గ్, నెదర్లాండ్స్ ప్రతినిధులు వోటింగులో పాల్గొనలేదు. ఇజ్రేల్ తో ఫ్రాన్సుకూడా తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేసింది. దురాక్రమణ జరిగిన నాటినుంచీ ఇజ్రేల్‌కు అనుకూలంగానే ఫ్రాన్సు వోటు చేస్తోంది. ఇజ్రేల్‌ను సైన్యాలు తొలగించమని హెచ్చరిస్తూ సమితి తీర్మానించడం ఇది ఆరవసారి.

ఇజ్రేల్ సైన్యాలను ఉపసంహరించగానే, సరిహద్దులలో సమితి దళాలను ఏర్పాటు చేయాలని రెండో తీర్మానానికి అనుకూలరకా 56 ఓట్లు వచ్చాయి. ప్రతికూలంగా ఎవ్వరూ వోటు చేయలేదు. మొత్తం 22 దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

ఈజిప్టు తక్కిన అరబ్ రాజ్యాలు, రష్యా కూటమి రాజ్యాలు తటస్థంగా ఉన్నాయి. ఈజిప్టులోపాటు రష్యా, ఫ్రాన్సు, అల్బేనియా, బల్గేరియా బైలోరష్యా, జెకోస్లావేకియా, ఇరాక్, ఇజ్రేల్, జోర్డాన్, లెబనాన్, లిబియా, మొరాక్కో, నెదర్లాండ్స్, పోలండ్, రుమేనియా, సౌదీఅరేబియా, సూడాన్, సిరియా, ట్యునీషియా, ఉక్రేన్, యెమెన్ రాజ్యాల ప్రతినిధులు వోటింగులో పాల్గొనలేదు.

ఈ రెండవతీర్మానంపై వోటింగును పైమంగళవారంవరకూ వాయిదావేయాలని రష్యా కోరింది. కాని ఇందుకు అనుకూలంగా 8 వోట్లు, ప్రతికూలంగా 52 వోట్లు వచ్చినందువల్ల వీగిపోయింది ఈ సూచనపై 9 మంది ఓటింగులో పాల్గొనలేదు.

ఈజిప్టు - ఇజ్రేల్ సరిహద్దులకు రెండు ప్రక్కలా సమితి సైనిక దళాలను ఉంచాలనీ, ఈజిప్టు సరిహద్దులో సమితి సైన్యం ఈజిప్టు ప్రభుత్వానుమతితోనే వ్యవహరించవలసి ఉంటుందనీ, ఈజిప్టు ప్రతినిధి డా॥ ఫౌజీ ఐక్యరాజ్య సమితిలో హెచ్చరించారు.

సమితి సైన్యాన్ని సరిహద్దులలో చేర్చడం, దురాక్రమణపరుల స్థానంలో బైఠాయించడానికీ కాదు. ఈజిప్టు - ఇజ్రేల్ మధ్య సమస్యలను పరిష్కరించడానికీ కాదని స్పష్టంగా అర్థం చేసుకోవాలని శ్రీ ఫౌజీ అన్నారు.

ఇజ్రేల్ సైన్యాల ఉపసంహరణ జరగగానే, సరిహద్దులలో సమితి దళాలను ఉంచాలన్న తీర్మానంపై తమ ప్రభుత్వ విధానాన్ని ఈజిప్టు విదేశాంగ మంత్రి డాక్టర్ ఫౌజీ సమితిలో పైవిధంగా స్పష్టంచేశారు.

ఈ సరిహద్దులలో ఉండే సమితి దళాలు, ఈజిప్టులో తక్కిన ప్రాంతంలో నిర్వర్తించిన విధులనుమాత్రమే నిర్వహించవలసి ఉన్నాయనీ, అందువల్ల ఈ దళాలను ఏర్పాటుచేయడం అన్నది ఈజిప్టు ప్రభుత్వంతో సమితి కార్యదర్శి చేసికొన్న ఒప్పందానికి లోబడే ఉంటుందనీ, భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ కృష్ణమేనన్ కూడా స్పష్టంచేశారు.

ఇజ్రేల్ సైన్యాలను ఉపసంహరించాలనీ, సరిహద్దులలో సమితి దళాలను ఉంచాలనీ, నిన్న సమితిలో భారత, అమెరికా, ఇండోనేషియా, యుగోస్లావియా, కొలంబియా, నార్వే, బెల్జీ

(3 పేజి 3 కాలం చూడుడు)

సైన్యాలను ఇజ్రేల్ ఉపసంహరించదట!

న్యూయార్కు, ఫిబ్రవరి 3: ఇజ్రేల్ రక్షణకు, అకాబా ఆఖాతంలో స్వేచ్ఛా నౌకాయానానికీ హామీలు ఈయకపోతే, ఈజిప్టు భూభాగంనుండి తమ సైన్యాలను ఉపసంహరించడానికి వీలుఉండదని ఇజ్రేల్ ప్రతినిధి చెప్పాడు.

ఈజిప్టుప్రభుత్వ అనుమతికి లోబడి ఉండాలి. సమితిదళాలు ఈజిప్టులో ఆక్రమణ సైన్యాలుగాలేవు. పైగా ఈ సైన్యాలు దురాక్రమణదారుల స్థానం ఆక్రమించడంలేదు; సూయజ్ కాలువ, పాలస్తీనాసమస్య, స్వేచ్ఛా నౌకాయానాలకు సంబంధించిన ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించడానికి ఈ సైన్యానికి అధికారంలేదు; ఏ విధంగానూ ఈజిప్టు సార్వభౌమాధికారానికి విఘాతం కలిగేటట్లు సమితిదళాలు వ్యవహరించడానికి వీలు లేదు. ఈ

(3 పేజి 3 కాలం చూడుడు)

గోవా భారత సత్యాగ్రహులు

33 మంది విడుదల

బొంబాయి, ఫిబ్రవరి 2: గోవాలో నిర్బంధంలో ఉన్న 33 మంది భారతీయ సత్యాగ్రహులను పోర్చుగీసుఅధికారులు యి వాళ విడుదల చేశారు.

కార్వార్‌కు ఆరుమైళ్లి దూరంలో ఉన్న మజాలీవద్ద, వీరు యీ రాత్రి సరిహద్దునుదాటి, దేశంలో అడుగు పెట్టారు.

విడుదల అయినవారిలో, శ్రీయుతులు త్రిదీబ్ చౌధురీ, యస్. జి.గోరే మధులిమాయే, శ్రీ బాహులి మాయే, శ్రీమతి సింధుదేశ్‌పాండే ఉన్నారు.

పోర్చుగీసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలలో, దౌర్జన్యానికి పాల్పడని సత్యాగ్రహులను తుమించి, విడుదలచేయటం జరుగుతుందని, పోర్చుగీస్ ప్రభుత్వం యీ నెల 21 న లిస్బన్ నుంచి ప్రకటించారు.

ఇంకా నిర్బంధంలో ఉన్నవారిలో శ్రీ జగన్నాథరావ్ జోషి ఉన్నారు.

శ్రీయుతులు త్రిదీబ్ చౌధురీ, గోరే, జోషీ, యీ ఎన్నికల్లో లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. శ్రీ మధులిమాయేను సోషలిస్టుపార్టీ, బొంబాయి శాసనసభకు అభ్యర్థిగా నిలిపింది.

పశ్చిమ బెంగాల్‌లో శ్రీ చౌధురీకి ప్రతిగా కాంగ్రెసు పోటీచేయటంలేదు. శ్రీ గోరే, పూనా నియోజకవర్గంలో శ్రీ యస్. వి. గాడ్గిల్ (కాంగ్రెసు) తోనూ, శ్రీ జోషీ, కేంద్ర వాణిజ్య మంత్రి, శ్రీ డి. పి. కర్మార్కర్‌తో పోటీ చేస్తున్నారు.

పోర్చుగీసు ప్రభుత్వం, 1955 నుంచీ జరిగిన గోవా సత్యాగ్రహులలో మొత్తం 41 మంది భారతీయులను నిర్బంధించింది.

ఇవాళ విడుదల అయినవారిలో గుజరాత్ ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ ఈశ్వర్‌లాల్ పి. దేశాయ్ కూడ ఉన్నట్లు, నూరత్‌లో వారి భార్య అందిన తంతినిబట్టి తెలుస్తున్నది.

తెలంగాణాలో కాంగ్రెసు మొదటి విజయం

రాష్ట్ర శాసనసభకు పోటీలేకుండా సీతాకుమారి ఎన్నిక

హైదరాబాదు, ఫిబ్రవరి 3: ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నిజామాబాదు జిల్లా బన్సావాడా నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి సీతాకుమారి పోటీ లేకుండా ఎన్నికౌతున్నారు.

వీరి ప్రత్యర్థి శ్రీ శ్రీనివాసరావు (స్వతంత్ర) పబ్లిక్ వర్క్స్ అధికారుల వద్దనుంచి అవసరమైన సర్టిఫికెట్ ఒకటి చూపించలేకపోయినందున, వీరి అభ్యర్థిత్వాన్ని రిటర్నింగ్ ఆఫీసరు నిరాకరించారు. దీనితో ఈ నియోజక వర్గం నుంచి సమర్థవంతమైన అభ్యర్థి పత్రం కాంగ్రెస్ అభ్యర్థినిది మాత్రమే మిగిలింది.

శ్రీమతి సీతాకుమారి పోటీ లేకుండా ఎన్నికైనట్లు ప్రకటిత మౌతుంది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని అభినందన

విజయవాడ, ఫిబ్రవరి 2: చిత్తూరు రిజర్వు రాజమండ్రి సాధారణ నియోజకవర్గాలనుంచి శ్రీ గంగాధరరావ, శ్రీ డి. యస్. రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు ఆ ప్రాంతాల ప్రజలను అభినందిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఒక ప్రకటన చేశారు.

చిత్తూరు సాధారణ నియోజకవర్గానికి పోటీలు కూడా విజ్ఞత ప్రదర్శించి అసంతరియనం అయ్యాంగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేట్లు చూడాలని కోరారు. పక్షాపాతిని పోటీకుండా నిలిపించడం ప్రజాస్వామ్య ధర్మమని సూచించాలని సూచించారు.

ప్రకటన

తూర్పు గోదావరిజిల్లా, అన్నవరము గ్రామములో వేంచేసియున్న శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి వారి వెనుకటి ధర్మకర్తగారు తమ స్నేహితులకు స్థానాపరిచయపత్రాలు వ్రాయుట విషయములో చందాలు వసూలుచేయుటకుగాను కొన్ని అచ్చుపుస్తకములను యిచ్చియున్నారు. వారు వెంటనే ఆ పుస్తకములను, వసూలుచేసిన సొమ్మును ప్రస్తుతపు వంశపారంపర్యపు ధర్మకర్తకు వాపసుచేయకోరడమైనది దేవస్థానం తరఫునగాని, ధర్మకర్త తరఫునగాని, ఎవ్వరు అట్టి చందాలు వసూలు చేయరాదు. అటి చందాలు వసూలు చేయుచున్నట్లు తెలిసినయెడల తగిన చర్య తీసికొనబడును.

శ్రీరాజా ఇనుగంటి వెంకటగోపాలరావు,
వంశపారంపర్యపు ధర్మకర్త.
శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి వారి దేవస్థానము, అన్నవరము.
నెం. 6, పాఫీ మహమ్మదు వీధి, కెథడ్రల్ పోష్టు, మద్రాసు - 6.

సేలు నోటీసు

గుంటూరు మ్యునిసిపాలిటి

ది 20-2-57 బుధవారము ఉ. 9 గంటలనుండి అవుసరమైనయడల తరువాత రోజులలోను, మ్యునిసిపలు ఆఫీసు ఆవరణములో శ్రీ కమీషనరు మరియు స్పెషలు ఆఫీసరుగారిచే 1957-58 సం॥ రం నకు మార్కెట్లు, కబేళా, బస్సుస్టాండు, కార్టుస్టాండ్లు, లలో రుసుము వసూలుచేసుకొను హక్కు, రావుబహదూరు జాలయ్య మార్కెటు గోడవున్న లీజు, బహిరంగముగా వేలము వేయబడును. పాటకు సంబంధించిన షరతులు వగైరాలు ది 1-2-57 తేదీ గల గుంటూరుజిల్లా ఎక్స్ట్రా ఆర్డినరి గజెటులో ప్రచురించడమైనది. గజెటు కాపీని శ్రీ కమీషనరు మరియు స్పెషలు ఆఫీసరుగారిని లిఖితపూర్వకముగాగాని, స్వయముగాగాని ఆఫీసు పనిచేయు కాలములో అడిగి పొందవచ్చును.

సం॥ యస్. కృష్ణయ్యచెట్టి,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.
మ్యునిసిపలుఆఫీసు, గుంటూరు ది 1-2-57.

టెండరు నోటీసు

వాణిజ్య. పారిశ్రామిక శాఖ
ఆంధ్రప్రదేశ్

1957-58 వ సం॥నకు రాజమండ్రి, ఆంధ్ర పేపరు మిల్లువద్ద కొన్ని మైనరు పనులు చేయుటకు నున్నూ, స్టోర్సు సప్లయి చేయుటకునూ సీలు వేసిన టెండర్లు 1957 మార్చి 4 వ తేదీ మ॥ 12 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. వస్తువుల వివరములు షెడ్యూల్సు, సప్లయి షరతులు, తదితర వివరములు ప్రతి షెడ్యూలు 1-కి (సీలు మొత్తముతో సహా) రూ 2-0-0 చెల్లించి రాజమండ్రి, ఆంధ్ర పేపరుమిల్సు, జనరల్ మేనేజరునుండి పొందవచ్చును. పిమీద చెల్లించిన డబ్బు వాపసు చేయబడును. పంపదలచిన టెండరు దారులు మంచి అర్హత కొరకుగా పేరు మరియు షెడ్యూలు లేక షెడ్యూల్సు నెంబరున్నూ, డబ్బు తేనికి పంపినదియు, అడ్రసు వారి పేరు, పూర్తి చిరునామా కలిగియుండవలెను. నిర్ణయింపబడిన రుసుము చెల్లించక టెండరు షెడ్యూలు కొఱకు వచ్చు రిక్విజిషనును అంగీకరింపబడదు. టెండర్లు 1957 మార్చి 4 వ తేదీన రాజమండ్రి, పేపరుమిల్సు మేనేజరు వారిచే మ॥ 2 గంటలకు అప్పటికి హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

1957-58 సం॥నకు స్టోర్సుకు కావలసినవి షెడ్యూలు:—1. ముడి వస్తువులు అనగా పనికిరాని చిత్తు కాగితములు వగయిరా.
(2) రసాయన వస్తువులు.
(3) రంగులు, అడ్డకపురంగులు.
(4) బాలింగ్, క్లీమింగ్ నకు సామగ్రి.
(5) వి. రోపులు, చదునైన బెల్టింగ్స్
(6) వంటచెరకు.
(7) పేకింగ్ అండ్ జాయింటింగ్ మెటీరియల్స్.
(8) స్టయిల్స్ స్టీల్, టూల్ స్టీల్స్ & వాన్ ఫ్లెట్స్ వస్తువులు అనగా రాగి, ఇత్తడి పూచలు, మఱియు షీటింగ్ వగయిరా.
(9) ఎలక్ట్రోడ్స్, తదితర వెల్డింగ్ పరికరములు అండ్ ఆక్సిజన్.
(10) వాల్వులు.
(11) రబ్బరుహోస్, పైపులువగైరా.

1957-58 వ సం॥లో చేయవలసిన పనుల షెడ్యూలు

షెడ్యూలు:—బొగ్గు, కోకు రాజమండ్రి రైల్వేస్టేషనునుండి మిల్లు వరకు ట్రాన్స్పోర్టు చేసి, మిల్లు ఆవరణలో దానిని స్టాకుచేయుట.

(2) రాజమండ్రి గుర్జు షెడ్డు వద్ద రైల్వే వేగనులనుండి బొగ్గు, వేస్టుపేపరు రసాయనిక వస్తువులు, స్టోర్సు వగైరా దింపుట.

(3) పేపరుబేల్సును వేగనులో లోడ్ చేయుట.

(4) కోల్ సిండర్, బాంబూ డస్టు కొనుట.

(5) అడివినుండి వెదురును కోత స్థలమునకు తీసికొని పోవుట.

(6) వేస్టు పేపరు సార్టు చేయుట, దోసికిన మరియు మిల్లుకు వేస్టు పేపరు సప్లయి చేయుట.

(7) గుజ్జును రాయి ఉడికించుట, గుల్ల సప్లయి చేయుట.

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్
కామర్స్ ఆంధ్రప్రదేశ్.

చైనా ఖైదీలను అడ్డగించడంలేదు

చౌఎన్‌లేకు అమెరికా ప్రతినిధి జవాబు

న్యూఢిల్లీ, జనవరి 30: చైనాదేశస్థులెవరినీ, వారి ఇష్టానికి విరుద్ధంగా అమెరికాలో నిర్బంధించడం లేదనీ స్వదేశం వెళ్ళాలని ఒక్క ఖైదీతప్ప మిగతావారెవరూ అడిగినందువల్లా, కొందరు ఖైదీలు అమెరికా ఖయిదీల్లోనే ఉండడానికి ఒప్పుకుని స్వదేశం వెళ్లడానికి నిరాకరించారనీ, ఢిల్లీలోని అమెరికా రాయబారి కార్యాలయ అధికారి ఒకరు ప్రకటించారు.

అమెరికాలో ఖయిదులో ఉన్న చైనాదేశస్థులను కలుసుకుని వారి యిష్టాయిష్టాలను తెలుసుకోడానికి చైనా ప్రభుత్వం భారత రాయబార కార్యాలయాన్ని కోరింది.

భారత ప్రభుత్వ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: అమెరికాలోని చైనా ఖైదీలతో భారత ప్రతినిధి మాట్లాడేసమయంలో ఆ ప్రభుత్వం తమ ప్రతినిధి ఒకరు ఉండాలని పరతు విధించిందనీ, ఇందుకు చైనా అంగీకరించలేదనీ భారత ప్రభుత్వ అధికారులు వివరించారు.

ఈ ఖైదీలతో సంప్రదింపులకు భారత ప్రతినిధిని ఆహ్వానించగా ఆయన అంగీకరించలేదని అమెరికా ప్రకటించింది. పైనిబంధనతో కూడిన ఆహ్వానాన్ని గురించి పెకింగ్‌కు తెలియజేయగా, ఇందుకు చైనా అంగీకరించలేదనీ, అందువల్ల భారత ప్రతినిధి ఆ ఖైదీలతో మాట్లాడలేదనీ భారత అధికారులు తెలిపారు.

హంగరీలోని బ్రిటన్ విద్యార్థుల విడుదల

లండన్, ఫిబ్రవరి 1: గత నెల ప్రారంభం నుంచీ హంగరీలో నిర్బంధంలో ఉన్న నలుగురు బ్రిటిష్ విద్యార్థులను విడుదలచేసి, దేశంనుండి బహిష్కరిస్తారని తెలుస్తోందని హంగరీ వార్తా సంస్థ ప్రకటించింది. వీరు తాము చేసిన తప్పును అంగీకరించి, అందుకు విచారం తెలిపారట. ఇందువల్ల వీరిని విడుదల చేయాలని హంగరీ ప్రభుత్వం నిశ్చయించింది. ఈ నలుగురూ దేశంలో గూఢచారులుగా వ్యవహరిస్తున్నారని నిర్బంధంలో ఉంచారు.

ఇదే విధంగా మూడు వారాల క్రితం అరెస్టు చేసిన ఒక అమెరికన్ విద్యార్థిని కూడా విడుదల చేస్తున్నారని బుడాపెస్ట్ రేడియో ప్రకటించింది.

టెండరు నోటీసు

వాణిజ్య. పారిశ్రామిక శాఖ
ఆంధ్రప్రదేశ్

1957-58 వ సం॥నకు రాజమండ్రి, ఆంధ్ర పేపరు మిల్లువద్ద కొన్ని మైనరు పనులు చేయుటకున్నూ, స్టోర్సు సప్లయి చేయుటకునూ సీలు వేసిన టెండర్లు 1957 మార్చి 4 వ తేదీ మ॥ 12 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. వస్తువుల వివరములు షెడ్యూల్సు, సప్లయి షరతులు, తదితర వివరములు ప్రతి షెడ్యూలు 1-కి (సీలు మొత్తముతో సహా) రూ 2-0-0 చెల్లించి రాజమండ్రి, ఆంధ్ర పేపరుమిల్సు, జనరల్ మేనేజరునుండి పొందవచ్చును. పిమీద చెల్లించిన డబ్బు వాపసు చేయబడును. పంపదలచిన టెండరు దారులు మంచి అర్హత కొరకుగా పేరు మఱియు షెడ్యూలు లేక షెడ్యూల్సు నెంబరున్నూ, డబ్బు తేనికి పంపినదియు, అడ్రసు వారి పేరు, పూర్తి చిరునామా కలిగియుండవలెను. నిర్ణయింపబడిన రుసుము చెల్లించక టెండరు షెడ్యూలు కొఱకు వచ్చు రిక్విజిషనును అంగీకరింపబడదు. టెండర్లు 1957 మార్చి 4 వ తేదీన రాజమండ్రి, పేపరుమిల్సు మేనేజరు వారిచే మ॥ 2 గంటలకు అప్పటికి హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

1957-58 సం॥నకు స్టోర్సుకు కావలసినవి షెడ్యూలు:—1. ముడి వస్తువులు అనగా పనికిరాని చిత్తు కాగితములు వగయిరా.
(2) రసాయన వస్తువులు.
(3) రంగులు, అడ్డకపురంగులు.
(4) బాలింగ్, క్లీమింగ్ నకు సామగ్రి.
(5) వి. రోపులు, చదునైన బెల్టింగ్స్
(6) వంటచెరకు.
(7) పేకింగ్ అండ్ జాయింటింగ్ మెటీరియల్స్.
(8) స్టయిల్స్ స్టీల్, టూల్ స్టీల్స్ & వాన్ ఫ్లెట్స్ వస్తువులు అనగా రాగి, ఇత్తడి పూచలు, మఱియు షీటింగ్ వగయిరా.
(9) ఎలక్ట్రోడ్స్, తదితర వెల్డింగ్ పరికరములు అండ్ ఆక్సిజన్.
(10) వాల్వులు.
(11) రబ్బరుహోస్, పైపులువగైరా.

1957-58 వ సం॥లో చేయవలసిన పనుల షెడ్యూలు

షెడ్యూలు:—బొగ్గు, కోకు రాజమండ్రి రైల్వేస్టేషనునుండి మిల్లు వరకు ట్రాన్స్పోర్టు చేసి, మిల్లు ఆవరణలో దానిని స్టాకుచేయుట.

(2) రాజమండ్రి గుర్జు షెడ్డు వద్ద రైల్వే వేగనులనుండి బొగ్గు, వేస్టుపేపరు రసాయనిక వస్తువులు, స్టోర్సు వగైరా దింపుట.

(3) పేపరుబేల్సును వేగనులో లోడ్ చేయుట.

(4) కోల్ సిండర్, బాంబూ డస్టు కొనుట.

(5) అడివినుండి వెదురును కోత స్థలమునకు తీసికొని పోవుట.

(6) వేస్టు పేపరు సార్టు చేయుట, దోసికిన మరియు మిల్లుకు వేస్టు పేపరు సప్లయి చేయుట.

(7) గుజ్జును రాయి ఉడికించుట, గుల్ల సప్లయి చేయుట.

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్
కామర్స్ ఆంధ్రప్రదేశ్.

ఉన్నత పాఠశాలల్లో హిందీ బోధన

వారానికి నాల్గు పిరియడ్లు: శ్రీ కాళేశ్వరావు సూచన

విజయవాడ, జనవరి 29: హిందీ ప్రచారసభ మండలి వార్షికోత్సవం 25 తేదీన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి నివేదిక చదివారు. అధ్యక్షుడు ప్రసంగిస్తూ హిందీ వ్యాప్తికి మహాత్ముడు ప్రారంభించిన ఉద్యమం వివరించారు. ఆంధ్ర(రాష్ట్ర) హిందీ ప్రచార సంఘం చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఇంగ్లీషు ప్రాముఖ్యం క్రమేపీ తగ్గి హిందీ జాతీయభాషగా త్వరితత్వరగా వ్యాప్తిలోకి రాగలదన్న ఆశాభావం జనిబుచ్చారు. అసలు తెలుగు సంస్కృతి లేఖనంలో ప్రావీణ్యంగలవారికి దొరికిడం లేదన్నారు. కాంగ్రెసు ప్రభుత్వాలు సాధిస్తున్న బ్రహ్మాండమైన పురోభివృద్ధిని సమీక్షించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉన్నత పాఠశాలలలో వారానికి కనీసం నాలుగు పిరియడ్లయినా హిందీకి కేటాయించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించాలని సూచించారు.

శ్రీయుతులు ప్రతివాది భయంకరాచార్యులు, వేమూరి ఆంజనేయశర్మ, కాకరపర్తి భావనారాయణ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య ప్రసంగించారు.

తరువాత వక్తృత్వ పోటీలో గెలుపొందినవారికి బహుమతులను అధ్యక్షుడు పంచారు.

రాజమండ్రి యన్.జి.ఓ. సంఘ కార్యవర్గం

రాజమండ్రి, జనవరి 29: పట్టణ యన్. జి. ఓ. సంఘం తమ నూతనభవనంలో శ్రీ టి. హెచ్. యం. సదాశివయ్య అధ్వర్యాన సపండితి సత్కారం, పేదలకు అన్నదానం చేశారు.

క్రింది వారిని కార్య నిర్వాహకవర్గముగా ఎన్నుకొన్నారు. శ్రీ పోచంశెట్టి వెంకట కృష్ణారావు - అధ్యక్షుడు; శ్రీ వెంకటరావు-ఉపాధ్యక్షుడు; శ్రీ వారణాశి లక్ష్మణరావు-కార్యదర్శి; శ్రీ బి. ఎస్. మూర్తి - కోశాధిపతి; వీరుగాక ప్రతి ప్రభుత్వ శాఖనుంచీ ఒక్కొక్క ప్రతినిధిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఉన్న వేతనాల స్కేళ్ళలో ఏది ఎక్కువయితే అస్కేలును రాష్ట్రమంతా నాన్‌గెజిటెడ్ ఉద్యోగులందరకూ అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. (స్వ.వి.)

పెడనలో చేనేత సహకార సంఘం

బందరు, జనవరి 31: పెడనలో ఏర్పాటయిన సర్వోదయ చేనేత పారిశ్రామిక సహకారవృత్తి విక్రయ సంఘానికి సహకారసంఘాలసంయుక్త రిజిస్ట్రారు శ్రీ పి. జోసఫ్ రెడ్డి ప్రారంభం చేశారు. శ్రీ అంకెం వెంకటపతి అధ్యక్షత వహించారు.

సంఘం తరఫున శ్రీ కె. లింగరాజు వినతిపత్రం సమర్పించారు. శ్రీ జోసఫ్ రెడ్డి ప్రారంభం చేస్తూ సహకార సంఘాల లక్ష్యాలు, ప్రయోజనాలు వివరించారు. వనితిగృహాలు, విద్యాసౌకర్యాలవిషయమై ప్రభుత్వానికివిన్నవించి తగు సహాయం పొందవచ్చని చెప్పారు. అధ్యక్షుడు మాట్లాడుతూ చేనేత పారిశ్రామికులలో ఐకమత్య అవసరమున్నారు. శ్రీ నూకాడ ప్రకాశరావు గృహనిర్మాణం, రంగుల కొనుగోలు నిమిత్తం భారతసేవకసమాజం తగు సహాయం చేస్తుందని చేనేత పారిశ్రామికులు రు 5 వేలయినా ప్రోగు చేయాలనీ కోరారు.

తూర్పుగోదావరి ప్రజాశాంతి సంఘం

కాకినాడ, జనవరి 31: తూర్పు గోదావరిజిల్లా ప్రజాశాంతి అభివృద్ధి సంఘం జనవరి 26 వ తేదీని జిల్లాకలెక్టరు శ్రీ ఎ. కృష్ణస్వామి అధ్యక్షతన సమావేశమైనది. మాజీమంత్రి డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు, శాసనసభ్యుడు శ్రీ నడింపల్లి రామభద్రరాజు, పారిశ్రామిక ఆర్థిక సంస్థ అధ్యక్షుడు శ్రీ బిక్కిన వెంకటరత్నం ప్రభృతులు సమావేశానికి హాజరైనారు. (స్వ వి.)

యలమంచిలి తాలూకా పంచాయతీ అధ్యక్షులు

యలమంచిలి, జనవరి 30: తాలూకాలోని పంచాయితీ అధ్యక్షులు శ్రీ వెంటకోట వెంకటరమణ అధ్యక్షతన 27వ సమావేశమై తాలూకా పంచాయతీ అధ్యక్ష సంఘం ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు—శ్రీ నగిరెడ్డి సత్యనారాయణ, కార్యదర్శి—శ్రీ ఓరుగంటి లక్ష్మీనారాయణ.

తాలూకాలోని వివిధ గ్రామాల సమస్యలు చర్చించారు. (స్వ. వి.)

టి. ఎస్. ఎల్. సి. పరీక్ష ఎప్రిల్ 2 కు వాయిదా

కర్నూలు, జనవరి 30: ఈ ఏడాది మార్చినెల 27 వ తేదీనుంచి జరుపడానికి ఖరారు ఏర్పాటుచేసిన టి. ఎస్. ఎల్. సి. పరీక్ష ఎప్రిల్ 2 వ తేదీ నుంచి జరపడానికి నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షలశాఖ కమిషనరు ప్రకటించారు.

వర్తకులు కూడా ప్రజా సేవకులే

నీతిగా వ్యవహరించాలని శ్రీ త్రివేదీ విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 2: "వర్తక వాణిజ్యాలలో పనిచేసేవారు కూడా ప్రభుత్వ ఉద్యోగులంతటి ప్రజాసేవకులే; ఈ ఉభయ వర్గాలు కూడా ఆకళంకమైన నీతిని ప్రదర్శించాలి." అని బ్రదూకా వాణిజ్యశాఖల వారి కోత్సవంలో గవర్నరు శ్రీ చందూలాల్ త్రివేదీ అన్నారు.

గవర్నరు ఇంకా ఇట్లా చెప్పారు: "కందటయుద్ధంలో ప్రజల నైతికస్థాయి చాలా తగ్గిపోయింది. ఆర్థికస్థితి బాగుపడినా, నైతికస్థాయి బాగుపడలేదు. నిరసందేహలు కలవారు సమాజానికి ధర్మకర్తలవంటివారు. తగిన ప్రజాహితి కార్యక్రమాలకు వారు డబ్బు ఖర్చు చేస్తేనే వారి ఔదార్యం లోకానికి తెలుస్తుంది. వ్యాపారస్తులు లాభాలను సంపాదించవచ్చు. కాని వానికి ఒక పరిమితి ఉండాలి. మితిమీరి సంపాదిస్తే ఇతరులే కాక, ఆదాయులుకూడా వ్యాపారస్తుల పైఖరిని గర్హిస్తారు."

హోటేలులో గెలుపొందినవారికి బహుమతులను శ్రీమతి కుసుమ్ త్రివేదీ పంచిపెట్టారు.

గవర్నరు పర్యటన కార్యక్రమం

హైదరాబాదు, ఫిబ్రవరి 2: గవర్నరు శ్రీ త్రివేదీ ఈ నెల 13వ ఇక్కడినుంచి బయలుదేరి కొమారెడ్డి, యల్లారెడ్డి గ్రామాలనుంచి, మధ్యాహ్నానికి నిజాంసాగరం చేరుతారు. మధ్యాహ్నం అచ్చంపేట, బంజేపల్లి గ్రామాలకు వెళ్తారు. 14 న తిరుమలాపురం, బంసవాడ, రుద్రూరు, బోధన్ చక్కెర ఫ్యాక్టరీ, యడపల్లి చూస్తారు. 15 వ తేదీ నిజామాబాదు, దేవేపల్లి చూచి 16 న ఇక్కడికి తిరిగి వస్తారు.

కనకనపల్లి హత్యానేరం

ముద్దాయి విడుదల

హైదరాబాదు, ఫిబ్రవరి 2: కనకనపల్లి హత్యానేరంలో, ముద్దాయి మహమ్మద్ కాసిం నేరంచేసినప్పుడు చూచామని చెప్పినవారి సాక్ష్యాన్ని నమ్మక, అనుమానానికి తావు లేకుండా ముద్దాయిపై దోషం ఋజువుకాలేదని హైదరాబాదుజిల్లా సెషన్సుజడ్జి సయ్యద్దీన్ మహమ్మద్ తీర్పు చెప్పారు.

కనకనపల్లి గ్రామస్తుడు భీమిరెడ్డి ఇంటిపై ముద్దాయి, మరి ముగ్గురూ దొమ్మీచేసి, భీమిరెడ్డిని చంపి ఇంటిలో వాళ్ళను కొట్టి, నగలు ఎత్తుకుపోయారని నేరారోపకుల వాదన. నేరంచేసి ముద్దాయిలు తప్పించుకుపోతూ, వెంటాడిన వారిపై రాళ్ళూ, మందుగుండు సామానులు విసిరారని నేరారోపకులు ఆరోపించారు.

నేరం జరిగినప్పుడు చూచామని చెప్పినవారి సాక్ష్యాన్ని, సెషన్సుజడ్జి తోసిపేశారు. అనుమానించడానికి వీలు లేకుండా నేరాన్ని నేరారోపకులు ఋజువుచెయ్యలేదనీ, ముద్దాయి నిర్దోషి అనీ నిర్ణయించారు.

రాజధానిలో మళ్ళీ పట్టపగలు చోరీ

రు 1500 అపహరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 2: పంజాగుట్టాలోని ప్రభుత్వోద్యోగులలో ఒకరి ఇంట్లో మళ్ళీ పట్టపగలే దొంగతనం జరిగింది. మొత్తం రు 1500 నగలూ, రొక్కమూ దొంగలు ఎత్తుకుపోయారు.

మొన్నటి రోజున సచివాలయోద్యోగులు మైత్రేయీ, ఆమె సోదరీ కార్యాలయానికి వెళ్ళగాచూసి, పట్టపగలు దొంగలు వారి ఇంటితాళం సగలగొట్టి, లోనికి ప్రవేశించారు. బంగారు గాజులూ, చీరెలూ, ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన నెలజీతం-అనీ ఇవ నేమిటి ఇల్లంతా దోచుకుపోయారు. దర్యాప్తు జరుగుతున్నది.

యువజన కాంగ్రెసు చిహ్నం

సమూనా తయారు చేసినవారికి బహుమానం

విజయవాడ, జనవరి 30: యువజన కాంగ్రెసు దినోత్సవంనాటికి, లోహం మీదా, కాగితంమీదా యువజన కాంగ్రెసు ఆశయాలను సూచించే చిహ్నాన్ని ముద్రించటానికి వీలుగా, ఒక సమూనా తయారుచేసి పంపిన వారికి రు 50 బహుమానం లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జె. రాధాకృష్ణరెడ్డి ప్రకటించారు.

పోటీలో పాల్గొనదలచే కళాకారుల వయస్సు 35 సంవత్సరాలను మించి వుండకూడదు. సమూనాలలో "యువజన కాంగ్రెసు" అని తెల్పే ఆంగ్ల మాటలు ఉండాలి. ఈనెల 15 వ తేదీలోగా సమూనాలు దిగువ చిరునామాకు పంపాలి. (ఎ. వి. సి. వి. యువజన శాఖ, 7, బండర్ మంతెర్ గోడ్సు, విజయవాడ.)

పోటీలో పాల్గొనే ప్రతివారికీ యువజన కాంగ్రెసు సర్టిఫికెట్ సంవత్సరంపాటు ఉచితంగా పంపుతారు.

వెనుకబడిన జాతుల విద్యార్థులు

ఆంధ్రతెలంగాణా సంఘాల విలీనీకరణ

గుడివాడ, జనవరి 30: ఆంధ్ర, తెలంగాణా వెనుకబడిన జాతుల విద్యార్థి సంఘాల విలీనీకరణకు ఇటీవల రెండు రోజులపాటు ఇక్కడ సమావేశం జరిగింది. సుమారు నయ్యిమంది విద్యార్థి ప్రతినిధులు రాష్ట్రం నలుమూలలనుంచీ వచ్చారు.

మొదటి రోజు కార్యక్రమం పతాకోత్సవంతో ప్రారంభమైంది. ఆహ్వాన సంఘం తరఫున శ్రీ బి. ఆశీర్వాదం సభికులకు స్వాగతం చెప్పారు. రాష్ట్ర వెనుకబడినజాతి విద్యార్థుల సమాఖ్య కార్యదర్శి శ్రీ బి. వి. రమణ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ డి. ఆర్. కుసుమ విద్యార్థి ఉద్యమ చరిత్రను వివరించారు. విద్యార్థి ప్రతినిధులు తమ తమ కేంద్రాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెల్పారు. సాయంత్రం శాసన సభ్యుడు శ్రీ బి. అప్పలస్వామి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీ జి. అరుణకుమార్ సభను ప్రారంభించారు. శ్రీయుతులు పి. హనుమయ్య ప్రభృతులు విద్యార్థులపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న విధానాన్ని విమర్శించారు. రాత్రి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. కుమారి ఉమాజోసఫిన్, కుమారి ప్రేమలీల నృత్యాలు చేశారు. కళాశాల విద్యార్థులు నాటకాలు ప్రదర్శించారు.

రెండవ రోజు కార్యక్రమం వాగ్వివాద పోటీలతో ప్రారంభమైంది. శ్రీ బి. ఆశీర్వాదం సభకు అధ్యక్షత వహించి పోటీలు నిర్వహించారు. తదుపరి శ్రీ వి. వి. ఎల్. నరసింహారావు అధ్యక్షతను వైజ్ఞానిక సభ జరిగింది. శ్రీ సి. హనుమయ్య లలిత కళల ప్రాముఖ్యాన్ని వివరించారు. పలువురు యువ రచయితలు తమ రచనలు వినిపించారు. సాయంత్రం అఖిలభారతవెనుకబడినజాతి విద్యార్థి సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షుడు శ్రీ ఎన్. శివరాజ్ ను పురవీధులలో ఊరేగించారు. ఊరేగింపు అనంతరం శ్రీ బి. వి. రమణ అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ శివరాజ్ వెనుకబడిన జాతులవారికి శ్రీ అంబేద్కార్ చేసిన సేవను వివరించి విద్యార్థులు విద్య విజ్ఞానం సంపాదించాలని సలహా చెప్పారు. శ్రీ కోనాడ సూర్యప్రకాశరావు మొదలైనవారుకూడా మాట్లాడారు. ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ వేపాటి బసవయ్య వందనసమర్పణం చేశారు. తదుపరి వినోదకార్యక్రమాలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడినజాతి విద్యార్థుల సమాఖ్య కార్యవర్గానికి దిగువసభ్యులు ఎన్నికయ్యారు. శ్రీ ఎ. వి. వెంకట్రావు (అధ్యక్షుడు), డి. ఆర్. కుసుమ (ఉపాధ్యక్షుడు), బి. వి. రమణయ్య (కార్యదర్శి), వి. బసవయ్య, ఎం. నాగేంద్రం (సహాయ కార్యదర్శులు), కె. సుబ్బారావు (కోశాధికారి)

గోపన్నపాలెం అభివృద్ధి కేంద్రం

తీసివెయ్యరని కలెక్టరు హామీ

ఏలూరు, జనవరి 31: రాష్ట్రప్రభుత్వం గోపన్నపాలెంలోని అభివృద్ధిశాఖ కేంద్రాన్ని తీసివెయ్యాలని యోచించటంలేదనీ, పైపెచ్చుకేంద్రంలోని కొట్లి పెంపకం, గ్రామీణ పరిశ్రమల విభాగాలను అభివృద్ధిపరచాలని అనుకుంటోందనీ జిల్లా కలెక్టరు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు తెలిపారు.

ఆయన నిన్న గోపన్నపాలెం అభివృద్ధికేంద్ర ద్వితీయవార్షికోత్సవానికి అధ్యక్షతవహిస్తూ ఈవిషయం ప్రకటించారు.

కేంద్రంలో ఇంతవరకూ 199 మంది గ్రామనాయకులకు శిక్షణ లభించిందనీ, ప్రాతిపదిక వ్యవసాయ శిక్షణ విభాగంలో 44 మందికి శిక్షణ పూర్తికాగా మరో 78 మంది ఇప్పుడు శిక్షణ పొందుతున్నారని ప్రధానాధ్యాపకుడు నివేదికలో పేర్కొన్నారు.

చీరాలలో బియ్యం ధరల పెరుగుదల

చీరాల, జనవరి 28: పట్టణంలో బియ్యం ధరలు నానాటికీ పెరిగిపోతున్నాయి. సుమారు నెలరోజుల క్రితం మానిక రు 0-15-0కు అమ్ముడైనవి.

శ్రీ అక్కల కోటయ్య డిప్యూటీ తహశీల్దారును కలుసుకుని ధరల పెరుగుదలవల్ల పేదజనులు పడుతున్న ఇబ్బందులు వివరించి ప్రభుత్వం వెంటనే చౌక విక్రయశాలలు పెట్టి బియ్యం అమ్మించాలని విజ్ఞప్తిచేశారు. డిప్యూటీ తహశీల్దారు అందుకు తన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బియ్యం ధరల స్థితిగతులను తెల్పుతూ శ్రీ కోటయ్య జిల్లా కలెక్టరుకి కూడా తంతి పంపారు. (స్వ. వి.)

కడపలో పన్నుచెల్లించని పొగాకు స్వాధీనం

కడప, జనవరి 29: పీడీల తయారీకి పనికొచ్చే రు 3 వేల విలువగల ఎన్నాన్ పొగాకు చెల్లించని పొగాకుపన్ను కలిగి పోవు దారం అక్రమరవాణా జరుగుతోందని వచ్చిన సమాచారంతో అక్రమరవాణా జరుగుతోందని వచ్చిన సమాచారంతో పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ కె. నాగేశ్వరశాస్త్రి పట్టుకున్నారు. దర్యాప్తు సాగుతోంది.

వెనుకబడిన జాతుల విద్యార్థుల సమాఖ్య కార్యవర్గం

విజయవాడ, జనవరి 30: ఆంధ్రప్రదేశ్ వెనుకబడినజాతి విద్యార్థుల సమాఖ్య కార్యవర్గానికి ఎన్నికయిన సభ్యులు:

అధ్యక్షులు: ఎ. వి. వెంకట్రావు, ఎం. ఎ. (కుమార్), ఎ. వి. రమణయ్య (కుమార్), ఎ. వి. రమణయ్య (కుమార్), ఎ. వి. రమణయ్య

శాఖాభివృద్ధికి ఇంజనీరింగు

రాజకీయాలతో సంపద వృద్ధి చెయ్యవని నెహ్రూ

బొంగాబాదు, ఫిబ్రవరి 2:- ఆర్థికాభివృద్ధిని గురించి ప్రజలు తమ దృష్టిని ప్రధానమ్ము పూర్తిగా మార్చుకొని, ఎక్కువ డబ్బు పెట్టి కాదాభివృద్ధి, సాంకేతిక నైపుణ్యాలపై ఆధారపడాలని, ప్రధాని నెహ్రూ ఇక్కడికి బహిరంగసభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ప్రపంచం అతివేగంగా పరిణామం చెందుతోంది. ఏదైనా కొలతను గుణంగా మారకుండా ఉండాలని ప్రయత్నిస్తే, అనారోగ్యం వాళ్ళకొక తిప్పని స్థితి వచ్చింది.

దేశంలో నిధ్యాపరిధానంకూడా దీనికి అనుగుణంగా మారిపోవాలని శ్రీ నెహ్రూ అన్నారు.

దేశానికి నిజమైనసంపద శాస్త్రజ్ఞులు సాంకేతిక నిపుణులే. వారివలనే వస్తు సంపద వృద్ధిచెందుతోంది కాని, రాజకీయ వాదాలు సిద్ధాంతాలవల్ల లభించే దినీసం ఉండదు.

అందువల్ల మన దేశానికి ఈనాడు అధికంగా కావలసినవారు శాస్త్రజ్ఞులూ సాంకేతిక నిపుణులే కాని, రాజకీయ వాదులు కాదు, అని శ్రీ నెహ్రూ అన్నారు.

మనదేశం ఈ కొద్దియేళ్లలో శాస్త్ర విజ్ఞాన రంగంలో ఎంతో అభివృద్ధి చెందింది. అణుశక్తి పరిశోధనలోకూడా పురోగమిస్తున్నారు.

మొదటి ప్రణాళికలో భారతదేశం ఆహారసంపదలో స్వయం సమృద్ధి సాధించింది. దేశంలో వస్తూత్పత్తి 26% పెరిగింది. రెండో ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధికి పునాది ఏర్పాటవుతుంది. వస్తూత్పత్తి 85% పెరుగుతుంది. ఈ ప్రణాళిక కాలంలో ముఖ్యంగా వృద్ధిచెయ్యవలసినది విద్యుచ్ఛక్తి, ఉక్కు.

భారత జాతీయ జీవనానికి సమాజ వికాస కార్యక్రమాలు ప్రాణం వంటివని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ కార్యక్రమాలు అణ్యస్త్రాలతో సమానమైనవి. వీనితో మనం విప్లవానికి మించినది సాధించగలం. వీనివల్ల మన పల్లె ప్రాంతాల రూపు మారిపోతోంది. గ్రామాల ప్రజలు విప్లవాత్మకమైన ఈ మార్పులను ఆమోదించారు.

భారతదేశం ఆర్థిక స్వయంపోషకత్వం, సామాజిక సమన్యాయ వ్యవస్థ సాధించడంకోసం కృషి చేస్తోంది. అది మన తరవాతి తరంవాటికైనా సాధ్యపడవచ్చునని తోస్తుంది. అదేమన జీవితకాలంలోనే సాధించినట్లయితే, నిజం [illegible]

[illegible] అతనికి సరుకు చిత్ర [illegible] సమాజంలో కి [illegible] నుండి ప్రజలందరూ [illegible] శ్రీ నెహ్రూ హితవు [illegible] విప్లవానికి పునాది [illegible] గాంధీజీ. దానిని కొన [illegible] భాగ్యతి ప్రజలందరి [illegible] న్నారు,

[illegible]లతా గుహల సందర్శనం

[illegible] ఫిబ్రవరి 2: ప్రపంచ [illegible] చిత్రకళా నిలయాలు [illegible] గుహలను ప్రధానిశ్రీ నెహ్రూ [illegible] బాటెన్ పతి, మంత్రి శ్రీ పటా [illegible] తోనూ, ఇతర పరివారంలోనూ [illegible] తిరిగి చూశారు.

శ్రీ నెహ్రూపైనున్న గుహలవద్దకు కొంచెమైనా అలసట లేకుండా 200 అడుగులమెట్లు చరచరా యెక్కి వెళ్ళారు.

మొదటి రెండు గుహలనూ శ్రీ నెహ్రూ, మౌంట్ బాటెన్ పతీ అత్యంత ఆసక్తితో చూశారు.

అజంతా గుహలవద్ద ప్రధాన అధికారిగా ఉన్న శ్రీ అబ్దుల్ వహీద్ ఖాన్ అక్కడి చిత్రాలను, చిత్రరచనా విధానాన్నీ వివరించి చెప్పారు. చిత్రతుకు రంగులనే విధంగా తయారుచేసి ఉంటారో కూడా శ్రీ ఖాన్ వివరించారు.

రెండో మిద్ధి మహాసాలక్రిందటనే బయటపడిన ఒక కొత్త గుహనుకూడా శ్రీ నెహ్రూ పరివారం చూశారు.

ఇందులో భిక్షువుల రాతిమంచాలు అవీ చూచి, ఇవి రోమ్ క్రైస్తవాలయాల క్రింద గుహలలో మాదిరిగా ఉన్నాయని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ గుహలనుబట్టి, రెండువేల యేళ్ళ క్రిందట రాతిమందిరాల నిర్మాణ విధానం గురించి అనేక చిత్రవిచిత్ర అంశాలు తెలియగలవని శ్రీ ఖాన్ అన్నారు.

నిరుద్యోగి ఆత్మహత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కొత్తగూడెం, ఫిబ్రవరి 1: కొత్తగూడెంలో శ్రీ పి. వంకట నారాయణ (40 సంవత్సరాలు) ఉద్యోగం పోయిన కారణంచేత నిన్న అనిశెట్టిపల్లి ప్రగూణికుల బంగళా ఆవరణలో ఉన్న నూయిలోపడి ఆత్మహత్య చేసుకొన్నాడు.

ట్రెబ్యునల్ తీర్పు ననుసరించి బొగ్గుగనుల పనివారికి తక్కువ వారలకు ఆహారధాన్యాలు విక్రయించే సౌకర్యం రద్దు అయినందున కొత్తగూడెం బొగ్గుగనుల సహకార సంఘం ఇటీవల ఆయనను ఉద్యోగంలో నుండి తొలగించినదనీ, నిరుద్యోగం గురించే ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తున్నది. ఆయనకు భార్య, ఆరుగురు పిల్లలు ఉన్నారు.

కాంగ్రెస్‌కు వోటివ్వడం కశ్మీర్‌పై నెహ్రూకు బలం

నేటి క్లిష్టపరిస్థితులు గుర్తుచేస్తూ వోటర్లకు పండితపంత్ హెచ్చరిక

లక్నో, ఫిబ్రవరి 2: నైతిక సమర్థన, ఎలాటి రాజ్యాంగ నియమబలమూ లేకుండా, తాతలనాటి కాశ్మీర్ వివాదాన్ని పాకిస్తాన్ తిరిగతోడుతున్న యీ క్లిష్టసమయంలో కాంగ్రెస్‌నుత్రోసిరాజని, ప్రతిపక్షాలకు ఓటుచేయటం, చేతులారా శ్రీ నెహ్రూను బలహీనపరచటమే అని, నులిహాబాద్‌నగ్ర ఎన్నికల సమావేశంలో ప్రసంగిస్తూ, దేశీయాంగ మంత్రి పండిత గోవిందవల్లభపంత్ హెచ్చరించారు.

అంతర్జాతీయంగా గూడా యిప్పుడు అత్యంత క్లిష్టపరిస్థితి ఆసన్నమైనదని శ్రీ పంత్ హెచ్చరించారు.

శ్రీ పంత్ యీవిధంగా అన్నారు. కాశ్మీర్ భారతదేశాల ఐక్యత అవిచ్ఛిన్నమైనది. కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపిన పాకిస్తాన్ యిప్పుడు ఆరాష్ట్రంయొక్క మేలు కోరుతున్నవిధంగా నటిస్తూ, పెద్ద పెద్ద శీర్షికగీతులు వెలువరిస్తున్నది. ఇండోనేషియా, కొరియా, ఈజిప్టు ప్రతిపక్షంధినాలను జయప్రదంగా పరిష్కరించి సమితిలో అపారఖ్యాతిని ఆర్జించుకున్న భారతదేశంపట్ల అసూయతో కొన్ని రాజ్యాలు పాకిస్తాన్‌కు వంతపాడుతూ పరిస్థితిని అధ్వాన్నం చేసేందుకు తలపడ్డాయి.

"కాశ్మీర్ ఆక్రమిత ప్రాంతాలనుంచి తన సైన్యాలను ఉపసంహరించకుండానే, కాశ్మీరులో జనవాక్య సేకరణ జరపాలని పాకిస్తాన్ పట్టుపట్టుతున్నది. పాకిస్తాన్ ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు దాటినప్పటికీ, తన రాజ్యాంగాన్ని అనుసరించి యింతవరకు దేశంలో ఎన్నికలు జరుపని ప్రభుత్వం యీవిధంగా కోరటంలో నీతినియమాలు పూజ్యము. అలాంటి స్తోమతలేకూడా ఆప్రభుత్వాన్నికి లేదు.

"కాశ్మీర్ స్వయంగా తన రాజ్యాంగాన్ని యా బొందించుకోగా, పాకిస్తాన్, తదితరదేశాలు, దీన్ని విచిత్రచర్యగా అభివర్ణించారు. తమరాజ్యాంగాన్ని తయారు చేసుకు నే ముందు కాశ్మీర్ ప్రజలు తొమ్మిదిసంవత్సరాలు ఓపిక బట్టారు. అలాంటి ప్రజకు, రాజ్యాంగ నిర్ణయ హక్కును ఏవిధంగా త్రోసివేయగలము? కాశ్మీరీలకు ప్రమేయం లేని ఒక విదేశీ రాజ్యాంగాన్ని యితరులు ఏవిధంగా వారికి అంటగట్టగలరు?"

ప్రతిపక్షాల విమర్శ

తరువాత ప్రతిపక్షాలను విమర్శిస్తూ, కమ్యూనిస్టులను ఒకప్పుడు ప్రజాస్వామ్య విధ్వంసకులుగా చిత్రించిన ప్రజాసోషలిస్టు పార్టీ, యిప్పుడు కాంగ్రెస్‌ను ఓడించే ఉద్దేశ్యంతో అలాంటి కమ్యూనిస్టులతోనే చేతులు కలిపి, ఎన్నికల పొత్తు ఏర్పాటుచేసుకున్నదని పండిత పంత్ అన్నారు. ఈ ప్రజాసోషలిస్టుపార్టీ, అటు బెంగాల్‌లో కమ్యూనిస్టులతోను, యిటు మలబార్‌లో ముస్లిం లీగుతోనూ ఒప్పందాలు కుదుర్చుకున్నదనీ, యీ తంతు నిజంగా విచిత్రంగా ఉన్నదనీ శ్రీ పంత్ యీపార్టీ చర్యలను నిశితంగా విమర్శించారు.

కాంగ్రెస్ అధికారంలో కాశ్మీర్ చెయిదాటి పోదు

ముజఫరాబాద్, ఫిబ్రవరి 2: కాంగ్రెస్ అధికారంలో ఉన్నంతవరకు కాశ్మీర్ చెయిదాటిపోదని కాంగ్రెస్ అగ్రగణ్యుడు శ్రీ ఢేబర్ చెప్పారు.

ఎన్నికలలో పాల్గొంటున్న అన్ని పక్షాలు, శాంతియుతంగా యీ ఎన్నికలు జరగటానికి దోహదం కలిగించి, యితరులకు మార్గదర్శకులు కావాలని పిలిచారు. ప్రపంచం మొత్తంమీద భారతదేశమే మహత్తరమైన ప్రజాస్వామిక దేశమని కాంగ్రెస్ అగ్రగణ్యులు జబ్బ చరిచారు.

ఇజ్రేల్ సరిహద్దులో సమితి సైన్యం

(1వ పేజీ 7వ కాలం తరువాయి)

దళాల కర్తవ్యం అల్లా, ఈజిప్టు జరిగిన దురాక్రమణను తుదముట్టించడమూ, ఆ దురాక్రమణ సైన్యాలు సరిహద్దులమీరకు వైదొలగేటట్లు చూడడమూ, అని శ్రీ ఫాజీ స్పష్టం చేశారు.

ముందు ఇజ్రేల్ సైన్యం తొలగిపోవాలి

లేకపోతే రెండోతీర్మానం అర్థంలేనిది అని మీనన్

ఇజ్రేల్ సైన్యాలను ఉపసంహరించాలన్న తీర్మానం ఆచరణలో పెట్టకపోతే, సరిహద్దులలో సమితి దళాలను ఏర్పాటుచేయాలన్న రెండవతీర్మానానికి విలువ ఏమీ ఉండదని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కృష్ణ మీనన్, స్పష్టంచేశారు.

సమితి మొదటితీర్మానం చేసినతరువాత, ఇజ్రేల్ సైన్యాలు ఎలాంటి ఆలస్యం లేకుండా వైదొలగాలని తీర్మానించడానికి ఇది ఐదోసారో, ఆరోసారో, ఆలస్యం లేకుండా అంటే తక్షణమే అర్థం అని శ్రీ మీనన్ అన్నారు.

ఇజ్రేల్ సేనల ఉపసంహరణ పూర్తికాగానే, రెండవతీర్మానంలోని విషయాలను ఆచరించడానికి అవకాశం ఉంటుంది. సరిహద్దులలో ఈ సైన్యాలను ఉంచడం, ఉంచేకాల వ్యవధి, మొదలైనవిషయాలన్నీ ఆ ప్రాంత ప్రభుత్వ అనుమతికీ, సమితిదళాధికారి నిర్ణయించే అవసరాలకూ లోబడి ఉండాలి.

ఇజ్రేల్ సైన్యాల ఉపసంహరణను గురించి ఆదేశప్రధాని శ్రీ బెన్‌గురియన్ ఈమధ్యచేసిన ప్రకటన అందోళన కలిగిస్తోందని శ్రీ మీనన్ అన్నారు. పరిస్థితి ఇలాఉన్నా, సరిహద్దులవరకూ సైన్యాలను ఉపసంహరించమని ఇజ్రేల్‌ను సమితి కోరులోంది.

ఈజిప్టుభూభాగంలోఉన్న ఇజ్రేల్ సైన్యాలతోపాటు, వారిపోలీసులు, ఇతరబలగాలు అన్నీకూడా వైదొలగవలసిందేనని ఈతీర్మానం ఉద్దేశం.

సరిహద్దులలో సమితిదళం ఏర్పాటును గురించి మాట్లాడుతూ, ఈజిప్టులో ఏ భాగంలోనైనాసరే సమితి దళాలను ఉంచాలని ఎవ్వరూ సూచించలేదనీ, అలా ఎవ్వరూ చెప్పలేదనీ శ్రీ మీనన్ అన్నారు. ఈజిప్టు సార్వభౌమాధిపత్యానికీ, అంతర్జాతీయ న్యాయసూత్రాలకూ అభిమతంగానే, ఈజిప్టులో ఏ ప్రాంతంలోనైనా సమితిదళం కాలు పెట్టగలదన్నది ప్రాథమిక విషయమని ఆయన మరోమారు స్పష్టం చేశారు.

గాజా వ్యవహారం

గాజా ప్రాంతంనుండి దురాక్రమణ సైన్యాల ఉపసంహరణపై ఒక విషయం స్పష్టం కావలసి ఉందన్నారు. యీ ప్రాంతం ప్రతిపత్తిని గురించి ఇదివరలో కొందరు సందేహాలు లేవనెత్తారు. కాని దురాక్రమణకుముందు ఈ ప్రాంతం ప్రతిపత్తిపై ఎలాంటి అనుమానమూ లేకపోయింది.

ప్రపంచంలో ఎక్కడికైనా సమితి తమ దళాలను పంపవచ్చుననీ, ఆ దేశాలలో ఎన్నికలు జరపవచ్చుననీ, ఆయా ప్రభుత్వాల అధికారాలను స్వాధీనం చేసికొని వ్యవహరించవచ్చుననీ కొంతమంది ప్రసంగాలలో సూచిస్తున్నారు. కాని ఏ దేశ ప్రభుత్వం అనుమతీ లేకుండా సమితి పైరీతిని వ్యవహరించడానికి విలులేదని ప్రణాళికలో నిర్దిష్టంగా ఉంది. గాజా ప్రాంతంలోని సమితి దళాలుకూడా, తక్కిన ఈజిప్టు భాగంలో మాదిరిగానే వ్యవహరించవలసి ఉంటుంది. ఈ సైన్యాల ఏర్పాటుకు, విధులకూ సంబంధించిన విషయాలన్నీ ఈజిప్టు ప్రభుత్వంతో సమితి కార్యదర్శి చేసికొన్న ఒప్పందంపై ఆధారపడి ఉండాలి. ఒక వేళ ఇజ్రేల్‌పై దాడి జరిగినా, యీ నిబంధనలన్నీ ఆ దేశానికికూడా వర్తిస్తాయి. గాజా, పార్మ్‌ఎల్‌షేక్ ప్రాంతాలను గాని, మరే ఈజిప్టు ప్రాంతాన్నిగాని సమితి దళాలు ఆక్రమించుకోవచ్చునని ఒప్పందమూ లేదు, సమితి తీర్మానాలలో అటువంటి సూచన లేదని శ్రీ మీనన్ తెలిపారు. ఈ దళాలు ఒక ప్రాంతంపై ఆధ్యర్యం వహించే సైన్యాలుగా ఎన్నటికీ వ్యవహరించడానికి వీలులేదు.

అకాబా సమస్యతో సంబంధం లేదు

ప్రస్తుత సమస్యతో అకాబా అఖాతం తిరాన్ జలసంధి సమస్యలకు ఏమీ సంబంధం లేదని శ్రీ హామర్ షెల్డ్ తమ నివేదికలోనే పేర్కొన్నారు. ఉన్న సమస్యను న్యాయ వ్యవహారాల దృష్ట్యా పరిశీలించాలనే వారు సూచించారు.

ఇందువల్ల ఈ సమస్యల పరిష్కారానికీ, ప్రస్తుత తీర్మానానికి సంబంధం లేదు. ఈ సమస్యలకు సంబంధించిన పక్షాలన్నీ ఆమోదిస్తే, వీటివిషయం తిరవాతి చూసుకోవచ్చునని శ్రీ మీనన్ అన్నారు.

మొదటి తీర్మానానికే రష్యా సమర్థన

సైన్యాలను ఉపసంహరించనందుకు ఇజ్రేల్‌ను ఖండించవలసి ఉన్న, ఈ ఉపసంహరణను గురించిన మొదటి తీర్మానానికి అనుకూలంగా వోటు చేస్తున్నారని, రష్యా ప్రతినిధి శ్రీ కుజ్నెత్సోవ్ అన్నారు. తన సైన్యాలను గాజా, పార్మ్‌ఎల్‌షేక్ ప్రాంతాలనుండి ఉపసంహరించడానికిపాల స్తీనాసమస్యసందర్భంలో ఇజ్రేల్ తెలిపిన అనేక కోర్కెలకుచరతుగా రెండవతీర్మానం ప్రతిపాదితమైనట్లు ఉందన్నారు.

ఇజ్రేల్ వైదొలగాలని అమెరికా వాదం

ఇజ్రేల్ దళాలు పూర్తిగా వైదొలగిన అనంతరమే, సరిహద్దులలో సమితి దళాలను ఉంచే ప్రసక్తి వస్తుందని అమెరికా ప్రతినిధి శ్రీ లాడ్జ్ అన్నారు. ఇక ఎంతమాత్రం అలస్యం లేకుండా ఇజ్రేల్ వైదొలగాలని ఆయన హెచ్చరించారు. ఈ తీర్మానాలు పరిపూర్ణం కాదన్న విషయం గుర్తించామనీ, కాని ఇవి రాజీమార్గ ఫలితమనీ వారన్నారు. ఇజ్రేల్ ఉపసంహరణ, ఆప్రాంతంలో ప్రశాంతి పరిస్థితి ఏర్పాటులనుగురించి అనేకమంది సభ్యులతో సంప్రదించానన్నారు. ఉభయదేశాలూ 1949 నాటి యుద్ధ విరామ ఒప్పందాన్ని పూర్తిగా పాటించవలసి ఉందన్నారు.

గాజానుండి ఉపసంహరణను శ్రీ హామర్‌షెల్డ్ ఒక ప్రతినిధివర్గం సహాయంతో పరిశీలించాలనీ, సరిహద్దులలో దాడులు జరుగకుండా చర్యలు తీసికోవాలనీ కూడా శ్రీ లాడ్జ్ అన్నారు. ఇందుకు రెండో తీర్మానం తోడ్పడుతుందన్నారు. ఒకరిపై ఒకరు పోరాటం జరుపకుండా ఉంటారని స్పష్టమయ్యేవరకూ తిరాన్ సరిహద్దులలో సమితి దళం ఉండాలన్నారు. ఇది అకాబా సమస్య పరిష్కారానికి ఏవిధంగాను అడ్డంరాదన్నారు.

ఇజ్రేల్ తక్షణమే వైదొలగాలని లెబనాన్ విదేశాంగమంత్రి డాక్టర్ ఛార్లెస్ మాలిక్ అన్నారు.

ఢిల్లీ విద్యార్థులపై బాష్పవాయువు

(1 పేజి 5వ కాలం తరువాయి)

మీనన్ జిందాబాద్" అనే నినాదాలతో కొన్ని వీధుల్లో ఊరేగింపు జరిపారు.

అయితే ఉస్మానియా విశ్వవిద్యాలయం, నిజామ్ కాలేజి, మరికొన్ని విద్యాసంస్థల విద్యార్థులు నేటి హర్తాలలో పాల్గొనలేదు.

పాకిస్తాన్‌లోని విద్యార్థుల మాదిరి కాక మర్యాదగా మా అభ్యర్థనను తెలియచేయదలుచుకున్నామనీ, బహిరంగ ధర్నాలు, బొమ్మలను తగలెట్టడం వంటివి మేము చేయబోమనీ అఖిల భారత విద్యార్థి కాంగ్రెసు హైద్రాబాదు శాఖ ప్రతినిధులలో ఒకరు చెప్పారు.

స్టాంపు వెండర్లు ఎన్నికల్లో నిలబడకూడదని తీర్పు

అభ్యర్థుల దరఖాస్తులపై వివిధప్రాంతాలలో నిర్ణయాలు

గ్వాలియర్, ఫిబ్రవరి 2: రాష్ట్ర శాసనసభకు కమ్యూనిస్టుపక్షం తరఫున శ్రీ శాంతిస్వరూప్ బుల్లీ ఆనే ఒక స్టాంప్ వెండర్ దాఖలుచేసిన అభ్యర్థిత్వం చెల్లదని ఒక రిటర్నింగ్ ఆఫీసరు తీర్పు చెప్పారు. ఈ అభ్యర్థి రాష్ట్ర ప్రభుత్వంవల్ల కొంత ఆదాయం పొందుతున్నాడనీ, అందువల్ల అభ్యర్థిత్వం నిరాకరిస్తున్నాననీ తీర్పులో పేర్కొన్నారు.

బళ్ళారినుండి మైసూరు శాసనసభకు జరిగే పోటీలో జాతీయవిస్తరణ కార్యక్రమాలలో ఒక కాంట్రాక్టరు పోటీ చేయడానికి అర్హుడే అని ఒక తీర్పు వచ్చింది.

జాతీయ విస్తరణ పథకంలోని పనులను నిర్వహిస్తున్న శ్రీ కేవన సిద్దయ్య అనే కాంట్రాక్టరు, ప్రజా సోషలిస్టు పక్షం తరఫున సిరినుప్పు నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. ఈ కాంట్రాక్టులు నిర్వహిస్తున్నందువల్ల ఈయన అభ్యర్థి పత్రం చెల్లదని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామయ్యశెట్టి అభ్యంతరం చెప్పారు. ఉభయ పక్షాల వాదనలూ విన్నాక రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ టి. జె. రామకృష్ణ అభ్యంతరాన్ని త్రోసివేసి, శ్రీ సిద్దయ్య పోటీ చేయవచ్చునని తీర్పు చెప్పారు.

"జాతీయ విస్తరణపథకాలు ప్రజల కొరకు, ప్రజలచేత రూపొందించబడిన ప్రజాహిత కార్యక్రమాలు. ఈ పథకాల నిర్వహణ, ఆధ్వర్యం, రక్షణ మొదలైనవాటిలో ప్రభుత్వ బాధ్యత ఏమీ లేదు. ఈ కార్యక్రమాల నిర్వహణలో శ్రీ సిద్దయ్య ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధిగా మాత్రమే వ్యవహరిస్తున్నారుగాని ప్రభుత్వ కాంట్రాక్టరుగా వ్యవహరించడం లేదు.

జాతీయ విస్తరణ పథకాలకు నిపుణుల సహాయంతోపాటు కొంత గ్రాంటును కూడా ప్రభుత్వం ఇస్తోంది. అందువల్ల ఈపథకాల ప్రకారం జరిగే కాంట్రాక్టులను, ప్రభుత్వ కాంట్రాక్టులుగా పరిగణించడానికి వీలులేదు. కాంట్రాక్టులలో ఇలాంటి ప్రజా ప్రతినిధులకు ఆసక్తి ఉన్నా, బిల్లులు, డబ్బు చెల్లింపులకు మాత్రమే అతనిని కాంట్రాక్టరుగా వ్యవహరిస్తున్నారు. పైగా ఆతని ఆసక్తికూడా ధనసంబంధమైనటువంటిది కాదు; భారత ప్రభుత్వశాసనానికి విభిన్నంకాని స్వచ్ఛందసేవా ఆసక్తిమాత్రమే." అని తీర్పులో పేర్కొన్నారు.

గుంటూరులో అన్నీ సక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 1: లోక్‌సభ ఎన్నికలలో పోటీకి దాఖలు అయిన అభ్యర్థిపత్రాలను ఈ రోజున జిల్లాకలెక్టరు కార్యాలయంలో పరిశీలించడమైనది.

గుంటూరు జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో (గుంటూరు, తెనాలి, ఒంగోలు) దాఖలు అయిన అభ్యర్థి పత్రాలు అన్నీ సక్రమంగా ఉన్నట్లు ప్రకటించడం జరిగినది.

అభ్యర్థిపత్రాల ఉపసంహరణకు గడువు ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఉన్నది.

చిత్తూరులో ఒకరి ఉపసంహరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తిరుపతి, ఫిబ్రవరి 1: చిత్తూరు ద్విసభ్య నియోజక వర్గం జనరల్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి అభ్యర్థి పత్రం దాఖలు చేసిన శ్రీ పి. సుబ్బరామానాయుడు తమ అభ్యర్థి పత్రం ఉపసంహరించుకొన్నారు. ఈ స్థానానికి లోక్ సభాధ్యక్షులు శ్రీ మావడభూషి అంతాశయనం అయ్యంగార్ కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మరి ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయడానికి అభ్యర్థి పత్రాలు దాఖలు చేశారు.

ఎన్నికలలో జనసంఘ అభ్యర్థులు

145 లోక్‌సభకు, 659 శాసనసభకు పోటి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: వచ్చే ఎన్నికలలో జనసంఘం మొత్తం 145 లోక్‌సభ స్థానాలకు, 659 శాసనసభా స్థానాలకు పోటిచేస్తోంది. ఈ పక్షాన్ని అఖిల భారత పక్షంగా ఎన్నికలసంఘం గుర్తించింది.

వీరి అభ్యర్థులలో ఎక్కువమంది ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లనుండి పోటీ చేస్తున్నారు.

1952 ఎన్నికలలో ఈ పక్షం 93 పార్లమెంటు స్థానాలకు, 713 శాసనసభా స్థానాలకు పోటీచేసి, మూడు పార్లమెంటు స్థానాలలోను, 34 శాసనసభా స్థానాలలోను విజయం సాధించింది.

ఉత్తర ప్రదేశ్‌లో పరూఖాబాద్ నుండి శాసనసభకు జనసంఘం తరఫున శ్రీ మున్నవార్ అనే ముస్లిం అభ్యర్థి పోటీ చేస్తున్నాడు.

కేంద్రమంత్రులు నెహ్రూ, ఆజాద్, మహావీర్ త్యాగి, మోహన్ లాల్ సుఖాదియాలకు ఈ పక్షం పోటీ పెట్టింది.

ఎక్కడా స్వతంత్రులను సమర్థించరాదని ఈపక్షం తీర్మానించింది. రాజాస్థాన్‌లో హిందూ మహాసభతోను, బొంబాయిలో సంయుక్త మహారాష్ట్ర సమితితోను ఎన్నికల పొత్తులు కుదుర్చుకొంది.

ఈ పక్షం తరఫున పోటీచేసే వ్యక్తులకు ఆర్థికసహాయం చేసే స్తోమతు లేనందువల్ల అవ్యక్తులే ఎన్నికల ఖర్చును భరించాలనీ, నిజంగా ఆర్హులైన కొంతమందికి రాష్ట్రసంఘాలు ప్రోత్సహించినవి నిధినుండి కొంత సహాయం చేస్తారనీ, ఈ పక్షకేంద్ర కార్యాలయం ప్రకటించింది,

కాంగ్రెసు అభ్యర్థి పత్రం నిరాకరణ

తిరువేంద్రం, ఫిబ్రవరి 2: జేవీ కోశం నియోజకవర్గంలో కాంగ్రెసు తరఫున దాఖలు చేసిన కేరళ జాతీయ కార్మిక సంఘ నాయకుడు శ్రీ బి. కె. నాయర్ అభ్యర్థి పత్రాన్ని రిటర్నింగ్ ఆఫీసరు త్రోసిపుచ్చారు.

ఈ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకుదాఖలుచేసిన71అభ్యర్థిపత్రాలలోను ఒక్కటి మాత్రం త్రోసిపుచ్చారు. పాలఘాట్ రిజర్వ్‌డ్ సీటుకు పోటీ చేస్తున్న ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ సి. పి. ప్రసాద్ అభ్యర్థి పత్రాన్ని రిటర్నింగు ఆఫీసరు అంగీకరించలేదు.

బీహార్‌లో కాంగ్రెసు అభ్యర్థి పత్రం నిరాకరణ

పాట్నా, ఫిబ్రవరి 2: సాపేల్ నియోజకవర్గం నుండి శాసనసభ ఎన్నికకు దాఖలు చేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ లాటన్ చౌధురీ అభ్యర్థి పత్రాన్ని రిటర్నింగు ఆఫీసరు నిరాకరించారు. ఈయన ప్రస్తుతం శాసనసభా సభ్యుడు కూడా. ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు తరఫున ఈయన ఒక్కడే అభ్యర్థి పత్రం దాఖలుచేశారు.

గుంటూరు నియోజక వర్గం

నరసింహారావుగారి ప్రకటనపై విమర్శ

తెనాలి, ఫిబ్రవరి 1: గుంటూరు నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిని, ప్రజాసోషలిస్టుపార్టీ బలపరుస్తుందని రాష్ట్ర పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు చేసిన ప్రకటనపట్ల ఆశ్చర్యం వెల్లడిస్తూ, ఇది పార్టీ విధానానికి, ప్రధాన సూత్రాలకు కూడా విరుద్ధమనీ శ్రీ నరసింహారావుగారిది వ్యక్తిగతమైన అభిప్రాయమేగాని పార్టీది మాత్రం కాదనీ, జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ హెచ్. ఆర్. నూర్బాషావర ప్రకటిస్తున్నారు.

పార్టీసభ్యులు, అభిమానులు ఇదిగుర్తించాలనీ, ఎట్టి పరిస్థితులలోను కాంగ్రెసును ప్రజాసోషలిస్టుపార్టీ బలపరచడమన్న సమస్యే లేదనీ వారన్నారు.

[గుంటూరు నియోజకవర్గంలో కాంగ్రెసును ప్రజాసోషలిస్టుపార్టీ బలపరుస్తుందని శ్రీ పట్టంపల్లి పరమేశ్వరరావు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.]

అమెరికా రూజ్వెల్టు ఆశయాలు మరువరాదు

లండన్, జనవరి 31: "రూజ్వెల్టు ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత అమెరికా నాయకులు తమ చర్యలను రూపొందించుకోవాలి" అని వెనకటి అమెరికా అధ్యక్షుడు శ్రీ రూజ్వెల్టు 75వ వర్ధంతి సమయంలో మాస్కో రేడియో వ్యాఖ్యాత ఒకరు, అమెరికా ప్రభుత్వాన్ని ఉద్దేశించి విజ్ఞప్తిచేశారు.

ప్రపంచ పరిస్థితి అభివృద్ధిపొంది, విశ్వశాంతి పటిష్టంకావటానికి అమెరికా, రష్యాలసఖ్యం, ప్రధానఅంశంగా స్వర్గీయ రూజ్వెల్టు భావించారనీ, యిది సముచిత అభిప్రాయమని పిలన్నారు.

ప్రస్తుత అమెరికా నాయకులు గూడా యీ సత్యాన్ని కనీసం నోటి మాటలతో అయినప్పటికీ గుర్తిస్తున్నారని యీ వ్యాఖ్యాత తెలియజేశారు.

ఢిల్లీలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

న్యూఢిల్లీ, జనవరి 29: ఢిల్లీ ఆంధ్ర సంఘం యాజమాన్యంక్రింద క్రిందటి ఆదివారం సాయంకాలం త్యాగరాజ ఆరాధనోత్సవము జరిగినది. ఆరాధనోత్సవాలకు శ్రీ ఎమ్. ఎల్. శాస్త్రి, కర్నూల్ ఎమ్. కె. రావు ప్రభృతులు హాజరైనారు. శ్రీ జోస్యుల విశ్వనాథం వీణకచేరి జరిగినది. శ్రీ ఎస్. బాలచంద్రన్, శ్రీమతి జగదాంబారి కుమారి ఇ. లక్ష్మి, కుమారి వి. రామ త్యాగరాజ కీర్తనలు పాడినారు. ఆంధ్ర సంఘాధ్యక్షులు శ్రీ పి. వి. రాఘవరావు త్యాగరాజస్వామివారి భక్తి మార్గం వివరిస్తూ ప్రసంగించారు.

బ్రిటిష్ సైనికులపై సైరోషియాలో బాంబులు

సైరోషియా, ఫిబ్రవరి 1: సైరోషియాలో వివిధ ప్రాంతాలలోను ఏడు బాంబులను ప్రేల్చారు. ఇందువల్ల ఇద్దరు బ్రిటిష్ సైనికులకు దెబ్బలు తగిలాయి. మరో బాంబును వారి కారుపైవిసిరారు. సైప్రస్ ఉత్తర ప్రాంతంలో ఎవ్వరినీ గృహాలనుండి బయటకురాకూడదని కర్ఫ్యూ ఉత్తర్వు విధించారు. అవసరమైన మనుష్యులకోసం సైనికులు గృహాలను పరిశోధిస్తారట.

సింధియా

మదరాసు/రంగూన్

ఎం. వి. "సోనావటి"

6-2-57 తేదీన ప్రయాణమగును. పోర్ట్ నెం. 2 వద్ద మ. 3 గంటల నుండి స్టీమరుమీద ఎక్కుట ప్రారంభింపబడును.

స్టీమరు సా. 6 గంటలకు బయలుదేరును. ఇతర వివరములకు ఏజెంట్లుకు వ్రాసి తెలిసికొనవలెను.

ఏజెంట్లు:

కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కంపెనీ,

41, లింగిచెట్టి వీధి, మదరాసు1.

తంతి:"Jalanath" ఫోన్: నెం. 4973/3

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన శాఖాహార ఫలహారశాలలను శుభ్రపరచు నిమిత్తమై క్లీనింగ్ కాంట్రాక్టుకై ఛీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే - మద్రాసు - 3 వారి

ఆంధ్రప్రదేశ్ హైవేస్ డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

1. సీలువేసిన టెండర్లు యీ క్రింద కనపరచిన పనికిగాను కడప హైవేసు సూపరింటెండింగు ఇంజనీరు గారి చే 21-2-57 తేదీన మధ్యాహ్నము 4 గం.ల వరకు తీసుకొనబడును. టెండర్లు అదే రోజున 4½ గం.ల వరకు తెరువబడును.

2. టెండరు ఫారములు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో 12-2-57 నుంచి 19-2-57 తేదివరకు అమ్మకపు డబ్బుతో సహా రు. 20-5-0లు "హైవేస్ III Other Remittances"కు చెల్లూరు హైవేసుడివిజనలు ఇంజనీరు వారిపద్దుకు జమకట్టి చలానా పంపినవారు సూపరింటెండింగు ఇంజనీరు వారినుంచి పొంద వచ్చును. ఈ సొమ్ము వాపసు యివ్వబడదు.

పనియొక్క వివరము:-ఊర్నపాలెము వేములపాడు రోడ్ మై. 30/6 నందు పంతెన కట్టుట.

కంట్రాక్టుపద్దతి:-లమ్పస్సమ్.

ప్రథమ ధరావత్తు సొమ్ము:-రు. 2400.

కంట్రాక్టు కాలపరిమితి:-12 నెలలు.

సూపరింటెండింగు ఇంజనీరింగు హైవేస్ కడప, 29-1-57.

కమ్యూనిస్టుల దౌర్జన్యం

పాతర్లపాడు ఎన్నికల సభపై రాళ్లప్రయోగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి 1: మధిర నియోజక వర్గంలో పాతర్లపాడు గ్రామంలో ఎన్నికల సందర్భంలో కాంగ్రెసువారు ఏర్పాటుచేసిన ఊరేగింపు మీద కమ్యూనిస్టులు దాడిజరిపి రాళ్లు రువ్వినట్లు తెలుస్తున్నది. ఒక కాంగ్రెసు కార్యకర్త, చింతకాని పోలీసు స్టేషన్‌లో గ్రేటర్‌గా ఉన్న మహబూబ్ అలీకి గాయాలు తగిలినవి. గాయపడినవారు ఇరువురిని ఖమ్మంమెట్టులో ఆస్పత్రిలో చేర్చారు. పోలీసులు పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు.

తరువాత ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బి. సత్యనారాయణరావు అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ఈదౌర్జన్యాన్ని నిరసిస్తూ పలువురు ప్రసంగించారు. కాంగ్రెస్‌ను ఎన్నికలలో జలపదమని ప్రజలను అభ్యర్థిస్తూ ప్రముఖులు ప్రసంగించారు.

హిందీ నేపథ్య గాయకుల పోటీ

ఇరువురు ఆంధ్రుల ఎన్నిక

మద్రాసు, ఫిబ్రవరి 2: దక్షిణ ప్రాంతంలో హిందీ ఫిలిం నేపథ్య గాయకులను ఎంచటానికి మర్చీ-గోల్డ్‌విన్ మేయర్ సంస్థలు సంయుక్తంగా జరిపిన పోటీలో ఎన్నికైన ఒక బాలుని, ఒక బాలికను ప్రజలకు పరిచయంచేయటానికి నిన్న సాయంత్రం దాసప్రకాశ్ హోటలులో సభ జరిగింది. దక్షిణప్రాంతాన హిందీ నేపథ్య గాయకులుగా ఎన్నికైన ఉభయులూ ఆంధ్రులే.

భారతీయ ఫిలిములకు కొత్త నేపథ్యగాయకులను ఎంచటానికి కంపెనీలు అభిలభారత స్థాయిని యీ పోటీలను ఏర్పాటుచేసి నిర్వహించారు. దక్షిణ ప్రాంతంలో యీ పోటీని మహ్మద్ ఇబ్రాహీము కంపెనీ (మద్రాసు) నిర్వహించింది.

హిందీ చలనచిత్రాల విఖ్యాత డైరెక్టరులు మదన్‌మోహన్, అనిల్ బిశ్వాస్, నౌషద్ అలీ దక్షిణదేశానికి ప్రత్యేకంగావచ్చి నేపథ్య గాయకులను నిర్ణయించే కార్యంలో సహాయపడ్డారు. పలు గాయకుల లో ఉత్తములను ఎంచటంలో ప్రాంతీయ సంగీత దర్శకులు శ్రీ రాజేశ్వరరావు, శ్రీ రత్నం, శ్రీమతి సరళాదేవి వారికి తోడ్పడ్డారు.

తుది పోటీలో నెగ్గిన యిద్దరు విజేతలు విజయవాడకు చెందిన మాస్టరు కే. బి. కే. మోహనరావు కుమారి పద్మసుబ్రహ్మణ్యం. కుమారి పద్మ త్యాగరాజ వంశస్థురాలు. విజేతలు యిద్దరూ కొన్ని పాటలను పాడి తమ శ్రావ్యమైన గాత్రాన్ని ఆహూతులకు వినిపించారు.

మహ్మద్ ఇబ్రాహీము కంపెనీకి చెందిన శ్రీ యస్. యం. ఇబ్రాహీము అతిథులకు స్వాగతమిస్తూ గతి నవంబరు 14వ తేదీనుంచి ఈపోటీ ఏర్పాట్లు సాగుతున్నాయని చెప్పారు. దక్షిణదేశమంతటనుంచి 332 మంది దరఖాస్తులు అందజేశారనీ అంతమందిలో యిపుడు మన ఎదుటఉన్న మాస్టర్ మోహనరావు కుమారి పద్మ సుబ్రహ్మణ్యం దక్షిణాపథానికి పోటీ విజేతలుగా న్యాయకర్తలు నిర్ణయించారని కూడా ఆయన అన్నారు. వీరిద్దరు బొంబాయిలో ఇతర ప్రాంతాల విజేతలతో పోటీలో పాలొన్నాల్సి ఉండునని అక్కడి విజేతలలో బాలురకు రూ 2000, బాలికలకు రూ 2500 వేతనం యిస్తారని తెలియజేశారు.

శ్రీ మదన్‌మోహన్ సంగీత దర్శకుల తరఫున మాట్లాడుతూ ఫిలిం పరిశ్రమకు కొత్త నేపథ్యగాయకులు ఎంతైనా అవసరం ఉన్నారని యీ వ్యవహారాన్ని పరిశ్రమయే నిర్వహించవలసి ఉండగా మెట్రో, మర్చీ కంపెనీలు యిందుకు పూనినందుకు ఫిలిం పరిశ్రమవారి ధన్యవాదాలు పైకంపెనీలకు అర్పించవలసి ఉన్నదని అన్నారు.

ఈపోటీ ఏర్పాట్లలో చాలా తోడ్పడిన దాక్షిణాత్య సంగీత దర్శకులగు శ్రీ రాజేశ్వరరావు శ్రీ రత్నం శ్రీమతి సరళా దేవిగార్లకు ఇబ్రాహీము కంపెనీవారు కృతజ్ఞ పూర్వకముగా మర్చీ రేడియోలను మూడింటిని యివ్వదలచి ఉన్నారని ఆపనికి వేరేసమావేశం జరుగుతుందని కూడా శ్రీ ఇబ్రాహీమ్ చెప్పారు.

ఆంధ్రాయుర్వేద పరిషత్ మహాసభ

వరంగల్లు, జనవరి 31: ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ వారు 23 వ ఆంధ్రాయుర్వేద పరిషత్ మహాసభ ఫిబ్రవరి 23 వ తేదిని వరంగల్లులో జరపడానికి తమ అంగీకారం తెలియపరిచారు. మహాసభ జయప్రదంగా నిర్వహించడానికి కావలసిన ఏర్పాట్లు చేయడానికి డా॥ మధురకవి చంద్రయ్య అధ్యక్షులుగా ఒక ఉపసంఘం ఏర్పడినది. ఉపసంఘంలో ఈక్రింద నూచించిన వారు వున్నారు. వైద్య విద్వాన్ శ్రీ డి. వెంకటేశ్వరశర్మ ఉపాధ్యక్షులు. డా॥ బి. మల్లికార్జునరావు-కార్యదర్శి. వైద్యవిద్వాన్ శ్రీ బి. వెంకటయ్య-కోశాధిపతి, శ్రీయుతులు ఆర్. వెంకటరావు, డా॥ ఎస్. ఎస్. మల్లేశ్వర్, వైద్యవిద్వాన్ ఎ. నారాయణ, వి. రాజనరసయ్య, నూర ఆనందరావు, వైద్య విద్వాన్ కె. వెంకటయ్య సభ్యులు.

మహాసభ జరపడానికి వలసిన యేర్పాట్లు చేసిన తర్వాత ఆహ్వాన సంఘం ఏర్పడుతుంది. స్వ. వి.

సంస్కృత పరీక్షలు

చిత్తూరు, జనవరి 31: చిత్తూరు సంస్కృత భాషాప్రచారిణీ సభ వారి సంస్కృత పరీక్షలు ఏప్రిల్ నెల 6, 7 తేదీలలో జరుగుతవని పరీక్షా మంత్రి శ్రీ కె. శ్రీనివాసాచార్యులు ప్రకటించారు.

పరీక్షార్థులు దరఖాస్తులు పంపడానికి ఫిబ్రవరి 20వ తేదీ వరకు వ్యవధి ఇవ్వబడినది.

ఆరుకాళ్లు, రెండు తలల ఆవు దూడ

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి 1: ఖమ్మం తాలూకా కమలాపురం గ్రామంలో ఒక ఆవుకు ఆరు కాళ్లు, రెండు తలలు, రెండు మూపురములు, రెండు నోళ్లు కలిగిన దూడ పుట్టినది. అటువంటి దూడ పుట్టిన తోడనే ఆవు మరణించినది.

వందలాది ప్రజలు ఆ దూడను చూడడానికి కమలాపురం పోతున్నారు.

అనువాదంతో ప్రాచీన ఆంధ్రకవుల ప్రతిభ

శ్రీ దివాకర్ల వేంకటావధాని ప్రశంస: తెలుసుకోవాలని విద్యార్థులకు సలహా

హైదరాబాదు, ఫిబ్రవరి 1: "తెలుగువారమై పుట్టినందుకు మనమంతా గర్వించాలి. సహజ మాధుర్యం, విశిష్టతగల ప్రతిభావంతములైన ఆంధ్ర కావ్యాలను విద్యార్థులు క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకోవాలి. చక్కటి పాండిత్యం అలవరచుకోవాలి." అని సిటీ కళాశాల తెలుగు విద్యార్థుల సంఘ వార్షికోత్సవ సభలో డాక్టరు దివాకర్ల వేంకటావధాని నిన్న అన్నారు. సభకు సహకార శాఖ మంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు.

మంత్రికి కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎమ్. జియాఉద్దీన్, ఆంగ్లోపన్యాసకుడు, శ్రీ బి. రాఘవేంద్రరావు, సంఘం ప్రతినిధులూ స్వాగతం చెప్పారు. మంత్రిని, ఉపన్యాసకులనూ సభికులకు విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. ప్రభాకరరావుపరిచయం చేశారు.

శ్రీ సంజీవయ్య ఇట్లా అన్నారు: "ముక్కోటి ఆంధ్రుల చిరకాలవాంఛ తెలంగాణా ఆంధ్ర ప్రదేశ్‌గా రూపొందిన తరువాత తెలుగు భాష, తెలుగు సంస్కృతి అంటే తెలంగాణా ప్రజలకుగల గౌరవాదరణలు ప్రశంసనీయమైనవి. తెలుగు సాహిత్యాన్ని విద్యార్థులు తరచి చూడాలి."

శ్రద్ధగా తెలుసుకోండి

డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ఇట్లా చెప్పారు: "రాజాధిరాజులూ, మహావిద్వాంసులుఎంతగానో కీర్తించిన వాఙ్మయ విశిష్టతను మీరు శ్రద్ధగా తెలుసుకోవాలి. "దేశభాషలందు తెలుగు లెస్స" అని కృష్ణదేవరాయలు ప్రశంసించాడు."

"రాయలు సాహితీ సమరగాన చక్రవర్తి. కదనరంగంలో కత్తి పట్టుకుని వీరవిహారం చేసినట్టే సాహిత్యరంగంలో కూడా కలం పట్టుకుని రాయలు వీర విహారం చేశాడు."

"సంస్కృతాంధ్ర కన్నడభాషలన్నింటినీ చవిచూచి, తెలుగు భాష మాధుర్యాన్ని గమనించి నిష్పాక్షికమైన, నిశ్చితాభిప్రాయం ప్రకటించాడు రాయలు. మన రాజులూ, మన పండితులే కాక పాశ్చాత్య విద్వాంసులు కూడా ఆంధ్రభాష శ్రవణానందదాయకమైనదన్నారు; మాధుర్యమునందూ, స్వరూపమునందూ ప్రాచ్య దేశపు ఇటలీభాష తెలుగు అని ప్రశంసించారు. రాయలు రచించిన 'ఆముక్తమాల్యద' రసవత్తరమైన ప్రబంధం; మీ అందరూ తప్పకుండా చదవాలి."

"తొలుత వ్యాస వాల్మీకాది మహర్షులు నీతి, ధర్మప్రబోధకములయిన పురాణాలను రచించారు. వేద వేదాంగముల సారాంశాన్ని కథలు, ఉపాఖ్యానాలుగా వ్రాశారు. కవిత్రయమూ, బమ్మెరపోతన, శ్రీనాథాది ఆంధ్ర కవులు వాటికి మెరుగుపెట్టి తెలుగులోకి అనువదించారు. వీరి అనువాదాలు మూడు విధాలు — కథానువాదం, భావానువాదం, పదానువాదం."

"కవిత్రయం వారు కథానువాద పద్ధతినే అవలంబించినా అవి స్వతంత్ర గ్రంథాలుగా ప్రభాసిస్తున్నవి. వి. సంస్కృత కావ్యాలలోని అనౌచిత్యాన్నివారు తొలగించారు; ఎక్కువ ఔచిత్యంలో కథా సంవిధానం చేశారు. విరాట పర్వంలో కీచక భీముల పోరాటం అర్ధరాత్రి గోప్యంగా జరిగినా మామూలుగా జరిగే పోరాటం గందర గోళమంతా వ్యాస భగవానుడు విరచించాడు. వారు చప్పుకుకొకుండా యుద్ధం చేశారని తిక్కన వ్రాశాడు."

"అట్లాగే బృహన్నల నిజంగా నపుంసకుడేనా అని స్త్రీలచేత విరాటరాజు పరీక్షింప చేసినట్టు వ్యాసుడువ్రాశాడు. తిక్కన 'నిపుణంబుమై నరసి' అని చెప్పి కేవలం చూడటంతో మాత్రమే విరటుడు తెలుసుకున్నాడని వ్రాయడం చక్కటి ఔచిత్యాన్ని చూపుతున్నది. తమ అనువాదాలవల్ల భారతాన్ని స్వతంత్రమైన ఉద్గ్రంథంగా భారతి కవులు తీర్చారు చేశారు."

"కన్నడంలో భారతంవ్రాసిన పంపుడు కొన్ని జైన సంప్రదాయాలను జోడించడంవల్ల ఆయన అనువాదం కలుషితమైనది."

భావానువాదం

"శ్రీనాథుడిది భావానువాదం. అతని రచనలలో ప్రతిభ శూన్యం అనికొందరు అనవచ్చు. కాని, అతని ప్రతిభకూడా అసామాన్యమైనది. నలుని వివాహం సందర్భంలో ఉద్యానవనంలోని దమయంతివద్దకు హంసజేళ్ళింది. నలుని గొప్పతనాన్ని దమయంతికి వివరించేందుకు అతని 'స్మరకేళిని' హంస ప్రస్తావించినట్టు మూలంలో శ్రీ హర్షుడు వ్రాశాడు. వరుని ఈ మన్మథ క్రీడను కొత్త పెళ్ళికూతురువద్ద ప్రస్తావిస్తే వరునివీరాడ ఆమెకు జుగుప్స కలుగుతుంది-స్నేహాన్ని పెంపొందించేదుకు దోహద మివ్వదు. అందుకే శ్రీనాథుడు హంసచేత "కనక శైలమున గిరిజ కౌగిళులందు రెక్కలతో" నలుడికి విసురుతూంటామని చెప్పించడంలో ఔచిత్యం కనిపిస్తుంది"

"కౌశీఖండంలో వింధ్యాద్రి గర్వభంగం, సూర్యోదయం - పదిపన్నెండు పద్యాలలో అనన్య సామాన్యంగా శ్రీనాథుడు వర్ణించాడు."

"కవిత్రయంవారి అనువాదాలలో స్వాతంత్ర్యం కనిపిస్తుంది. శ్రీనాథుని అనువాదాలలో స్వాతంత్ర్యం లేకపోయినా ప్రతిభ కనిపిస్తుంది. ఆధునికుల అనువాదాలలో స్వాతంత్ర్యమూ ప్రతిభాకూడా శూన్యమే."

"జక్కన సాహిత్య పద్ధతికి పాల్కురికి సోమనాథుడు పుష్టి కలిగించాడు."

"మన శతకసాహిత్యం అపూర్వ సంపద. దాశరథీ శతకంలోనూ, కాళహస్తీశ్వర శతకంలోనూ తమ ఆత్మానుభూతినీ, భక్తి భావాన్నీ శతక కర్తలు చక్కగా వర్ణించారు."

"పరాశ్రయమైన కవిత్వం, ఆత్మాశ్రయమైన కవిత్వం అని రెండు విధాలు. శతకాలు ఆత్మాశ్రయములయినవి. తల్లికంటే బిడ్డ అదృష్టవంతురాలయినట్టు సంస్కృతంకంటే ఎక్కువ సౌభాగ్య సంపదలతో తెలుగు తులతూగుతున్నది. అక్షర సముదాయంలోనూ, మాధుర్యంలోనూ తెలుగుకు తెలుగే సాటి."

"త్యాగరాజు కీర్తనలలోని గేయ సాహిత్యం విని తాదాత్మ్యంపొందనివారుండరు. తేటతెనుగుకు క్షేత్రయ్య పదాలు నిదర్శనం. బమ్మెరపోతన భాగవతం మధుర ప్రబంధం."

"కృష్ణుడు - గోపికల మధుర ప్రణయాన్ని దివ్య శృంగారంగా వర్ణించి మోక్షసాధనగా మనకవులు చిత్రించారేగాని, కొందరు ఆధునికులు నూదిరిగా తుచ్ఛమైన కామాన్ని వర్ణించలేదు. ఆంధ్రుడై పుట్టడం, ఆంధ్రభాష మాట్లాడగలగడం, అమృతప్రాయమైన ఆంధ్రగ్రంథాలలోని విశేషాలను ఆస్వాదించగలగడం కేవలం పూర్వజన్మ విశేషమే గాని అల్ప తపస్సువల్ల వచ్చినది కాదు."

శ్రీ మామిళ్లపల్లి వెంకట నారాయణ వందనసమర్పణ చేశారు. సంగీత, నృత్య, వినోద ప్రదర్శనలు జరిగినవి.

అటవీ అభివృద్ధికి ప్రత్యేక సంఘం

కేంద్ర వ్యవసాయ మంత్రి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 1: దేశంలోని అడవులను అభివృద్ధి పరిచేందుకుగల అవకాశాలు పరిశీలించటానికీ, లభ్యమవుతున్న కలపను సక్రమంగా వినియోగించుకునే విషయంలో అవసరమైన చర్యలు సూచించటానికి భారత అటవీ సంఘం ఒక ప్రత్యేక సంఘాన్ని నియమిస్తున్నట్టు కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టరు పంజాబ్‌రావు దేశముఖ్ ప్రకటించారు.

నంద్యాల వ్యవసాయ పరిశోధనా కేంద్రం స్వర్ణోత్సవాలలో పాల్గొనే నిమిత్తం వెళుతూ, డాక్టరు దేశముఖ్ ఈ విషయాన్ని ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెల్పారు.

గ్రామీణ ప్రాంతాలలో గిడ్డంగులు నిర్మించే కార్యక్రమానికి కేంద్రంచేసే సహాయాన్ని ప్రస్తావించి, కేంద్ర సహకార అభివృద్ధి సంఘం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలుచేసే సిఫారసులను పరిశీలించి పల్లినూనె లవచేసేందుకు చలువ గిడ్డంగులు, నూనె పరిశోధనా కేంద్రాలు మొదలైనవి ఏర్పాటు చేస్తుందని మంత్రి వివరించారు.

ఆహారధాన్యాల ధరలు తగ్గించటానికి ఒకరాష్ట్రంనుంచి మరోరాష్ట్రానికి జరుగుతున్న ఎగుమతులు ఆపివేస్తారా అని ఒకవిలేఖరి వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ డాక్టరు దేశముఖ్ ప్రభుత్వానికి అటువంటి ఆలోచన లేదన్నారు. అయితే ధరలు తగ్గించటానికి చౌక విక్రయశాలలు ఏర్పాటు చేస్తామనీ, అవసరమని తోస్తే ప్రభుత్వం ధాన్యాలు కొనుగోలు చేయటం మానివేస్తుందనీ ఆయన తెల్పారు.

రాష్ట్రప్రాథమికోపాధ్యాయ సమితి మహాసభలు

గుంటూరు, ఫిబ్రవరి 1: ఆంధ్ర రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సమితి మహాసభలు ఈ నెల 6 వ తేదీని రేపల్లె తాలూకా భట్టిప్రోలులో జరుగనున్నవి. రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ఈ మహాసభలలో పాల్గొంటారు.

6 వ తేదీ ఉదయం విషయనిర్ణయ సభలు, అపరాహ్ణం మహాసభలు జరుగుతవి.

హైదరాబాదు, ఫిబ్రవరి 2: ప్రజా సోషలిస్టు పార్టీకి విదేశాలనుంచి డబ్బు వస్తున్నదని ఆలహాబాదులో ఇటీవల చేసిన ఆరోపణను ఋజువు చేయవలసిందిగా శ్రీమతి ఇందిరాగాంధీని కోరుతూ శ్రీయుతులు ఎస్. బి. గిరి, బి. సి. కొండయ్యగారలు ఒక ప్రకటన చేశారు.

ప్రజల కళాభిరుచిని అభివృద్ధి పరచాలి

కోలంక వెంకటరాజు సన్మాన సభలో విద్యామంత్రి విజ్ఞప్తి

తుని, జనవరి 30: "భారతదేశం అనాది నుంచీ కళాసంపదకు ప్రసిద్ధిగాంచింది. అజంతా, ఎల్లోరా గుహలలో ఉన్న శిల్ప చాతుర్యాన్ని చూస్తే లలితకళలు ఆనాడు ఎంత ఉన్నతస్థితిలో ఉండేవో తెలుస్తుంది. ప్రజల కళాభిరుచిని అభివృద్ధిపరిచేందుకు కళాకారులు, ప్రభుత్వం శక్తి పంచనలేకుండా కృషిచెయ్యాలి." అని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ఇటీవల ఇక్కడ మృదంగ విద్వాంసుడు శ్రీ కోలంక వెంకటరాజు సన్మానసభను ప్రారంభిస్తూ అన్నారు.

సభకు ప్రముఖ సంగీత విద్వాంసులు, సాహిత్య వేత్తలు, పురప్రముఖులు సుమారు 5 వేలమంది హాజరయ్యారు. సంగీత కళానిధి శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు అధ్యక్షతన వహించారు.

వేదపఠనంతో సభ ప్రారంభమైంది. కుమారి గెడ్డం సత్యవతి, శ్రీమతి వేమూరి భానుమతి ప్రార్థన గీతం గానం చేశారు. శాసనసభ్యుడు శ్రీ వత్సవాయి వెంకట కృష్ణ జగపతిరాజు సభికులకు స్వాగతం చెప్పి శ్రీ వెంకటరాజు మృదంగ విద్యా పాండిత్యాన్ని ప్రశంసించారు.

శ్రీ ద్వారం భావన్నారాయణ ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "ఆపాత మధురమైన సంగీతానికి శ్రుతి, లయ అనేవి రెండూ నూతా పితలవంటివి. లయవాద్యాలలో శ్రేష్ఠమైనదీ, ప్రాచీనమైనదీ మృదంగం. ఆంధ్రదేశంలోని ఉత్తమశ్రేణి మృదంగ విద్వాంసులలో శ్రీ వెంకటరాజు గారు ఒకరు. వారి పాండిత్యంలో ఒక ప్రత్యేకత ఉంది. గాత్రపాటకులకే కాక అతి సున్నితమైన జంత్రాలు వాయించే వారికికూడ వీరి శైలి అనుసరణీయం."

శ్రీ ఎక్కిరాల రామస్వామి ఆచార్యులు శ్రీ వెంకటరాజును ఆశీర్వదిస్తూ పొతిన భాగవతాన్ని బహూకరించారు. వర్తక సంఘం సమర్పించిన సువర్ణ ఘంటా కంకణాన్ని విద్యాశాఖామంత్రి ఆయన హస్తానికి అలంకరించారు. శ్రీ ద్వారం వెంకటస్వామి పండిత శాలువ కప్పారు. శ్రీయుతులు నూకల చిన సత్యనారాయణ, వంకాయల లక్ష్మణరావు శ్రీ వెంకటరాజు ప్రతిభా పాండిత్యాలను ప్రశంసించి రాష్ట్ర ప్రభుత్వం వారిని సన్మానించాలన్నారు. శ్రీ కౌకుళం సంగీత బృందంవారు నటరాజ విగ్రహాన్ని సమర్పించారు.

దేశంలోని పలు ప్రదేశాలనుంచి వివిధ సంగీత సంస్థలు, లలితకళా సంఘాలు పంపిన సన్మాన పత్రాలు సభికులకు వినిపించారు.

శ్రీ వెంకటస్వామినాయుడు వయోలిన్ వాయించారు. శ్రీయుతులు వెంకటరాజు, కుమారి ద్వారం మంగతాయారు, నిరిపిల్లి వెంకటరమణ, ప్రక్క వాద్యాలు వాయించారు.

సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ శ్రీ వెంకటరాజు తమకు తెలిసిన విద్య స్వల్పమైనప్పటికీ మిత్రులు ఆదరాభిమానాలతో సన్మానం జరిపారన్నారు.

శ్రీ విశ్వనాథ శాస్త్రికి పెద్దాపురం సన్మానం

పెద్దాపురం, జనవరి 30: శ్రీ వెంకటేశ్వర స్వామి వుత్సవ సందర్భంలో పవళింపు సేవ జరిపిన శ్రీ నేదూరి విశ్వనాథశాస్త్రికి పురజనుల తరపున సువర్ణ హస్తపుంటూర కంకణం ఇచ్చి సత్కరించారు.

శ్రీ కడియాల సీతారామశాస్త్రి పురాణ కాలక్షేపాలు చేశారు. శ్రీ నిడదవోలు అచ్యుతరామయ్య బృందం బుర్ర కథ గానం చేశారు. శ్రీ ఖండవిల్లి భానుమూర్తి, శ్రీ పెంటపాటి సర్వేశ్వరశాస్త్రి, శ్రీ కస్తుల కృష్ణారావు హరికథా కాలక్షేపాలు చేశారు. దశావతార వెండి విగ్రహాలు తాళ్ళూరి చిన్నయ్య, కొత్తి కామాక్షమ్మ, మంగళి శేషమ్మ, కేదారిశెట్టి నారాయణ, చెర్లోలు అన్నపూర్ణమ్మ, చావలి సీతమ్మ, వాగుకామరాజు, ముత్తా సుబ్బారాజు, మంగిపూడి నరసమ్మ, వల్లినాయి అచ్యుతాయమ్మ, మల్లాడి సూర్యకాంతమ్మ గారలు సమర్పించారు.

జమాబందీ వాయిదా

కందుకూరు తాలూకా గ్రామోద్యోగుల వినతి

కందుకూరు, జనవరి 29: తాలూకాలోని గ్రామోద్యోగులు శ్రీ ఎ. కామేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై సర్చార్జి లెఖ్ఖల తగ్గింపుకు ప్రభుత్వం ఇవ్వదలచిన సొమ్మును తీసుకోరాదని నిశ్చయించారు. 1366 ఫసలీ జమాబందీ జూన్ వరకు పొడిగించాలని, ఫారాలు వగయిరా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లద్వారా గ్రామాధికారులకు అందజేస్తూ వుండాలని, తాలూకా కచేరీలో నిల్వ వుంచరాదని కోరుతూ తీర్మానించారు.

నూతన కార్యవర్గ అధ్యక్షు, ఉపాధ్యక్షు, కార్యదర్శులుగ, సోమేనేని వెంకటసుబ్బారావు నాయకు, ఇంద్రాజు గోపాలకృష్ణయ్య, మారసరాజు రాజారావు గారలను ఎన్నుకున్నారు. కోశాధికారి — శ్రీ జి. జెల్లెర్ల మూడి శ్రీరాములు.

భూములకు బదులు ధన సహాయం

తూర్పుగోదావరి రాజకీయ బాధితుల సూచన

రాజమండ్రి, జనవరి 28: జిల్లా రాజకీయ బాధితులు రిపబ్లిక్ దినోత్సవం రోజున విక్రమమండిరలో సమావేశమై తమకు భూములను మంజూరు చేయటంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సవ్యంగా లేదని విమర్శించి ఇంతకంటే ధన సహాయం చేయటం మంచిదని సూచించారు.

సమావేశానికి శ్రీ బులుసు సీతారామశాస్త్రి అధ్యక్షతవహించారు. శ్రీయుతులు అంకరాజు శంకరరావు సుబ్బ బ్రహ్మదేవశాస్త్రి, మంతెన సుబ్బరాజు, గుండెపూడి రామకృష్ణశర్మ, నందూరి నరసింహాచారి, బోడపాటి శివరామకవి మొదలైనవారు ప్రసంగించారు.

సత్యాగ్రహోద్యమంలో శిక్షలు అనుభవించినవారిని రాజకీయ బాధితులు అనటంకంటే రాజకీయమోధులు అని వ్యవహరించాలనీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెసువారికి వీరికీ సన్నిహిత సంబంధాలుండాలనీ సమావేశంలో తీర్మానించారు.

శ్రీ కాకుళం జిల్లా పొగాకు వర్తక మహాసభ

శ్రీ కాకుళం, జనవరి 31: జిల్లా పొగాకు వర్తక సంఘం శ్రీ అంధవరపు లచ్చన్న అధ్యక్షతన సమావేశమై మొదటి జిల్లా సర్వ సభ్య సమావేశం ఫిబ్రవరి 12 న ఇక్కడ జరపాలని నిశ్చయించారు. శ్రీ బి. రాజగోపాలరావును ప్రారంభకులుగా ఆహ్వానించ నిశ్చయించారు.

శ్రీ బసవ అప్పారావు, శ్రీ బసవ శ్రీనివాసరావు, శ్రీరాజాపంతుల సుబ్బారావు అధ్యక్షు, ఉపాధ్యక్షు, కార్యదర్శులుగ ఒక ఆహ్వానసంఘం ఎన్నుకున్నారు. సభ్యులు- అల్లంశెట్టి రాంబాబు, రాజాపంతుల కొమరాజు పలశెట్టి వల్లభరాయుడు, అంధవరపు లచ్చన్న, మాడుగుల నూరిబాబు, జిల్లేపల్లి సూర్యనారాయణ, అట్ల రామకృష్ణారావు, మాడుగుల సత్యనారాయణ, మాడుగుల రఘునాయకులు అల్లంశెట్టి రాములు, బసవ సత్యనారాయణ, కృష్ణమూర్తి, కేకల అప్పారావు గారలు.

ఉద్యోగ వార్తలు

హైదరాబాదు, ఫిబ్రవరి 2:—

డాక్టరు పి. నూర్యారావుకు బదులు కృష్ణాజిల్లా వైద్యాధికారి డాక్టరు కె. మోహనరావు నూగూరు మలేరియా నివారణశాఖ ఉద్యోగిగా నియమితులయినారు. కృష్ణాజిల్లా వైద్యాధికారిగా డాక్టరు పి. నూర్యారావు నియమితులయినారు.

డాక్టరు జి. ఆర్. బాగి నికిందరాబాదు ఆసుపత్రికి బదిలీ అయినందున ఆయనకు బదులు ఉస్మానియా ఆసుపత్రి సివిల్ సర్జనుగా డాక్టరు జి. సుబ్బారావును నియమించారు.

విశాఖపట్టణం ఆసుపత్రి సూపరింటెండెంటుగా డాక్టరు ఎమ్. కృష్ణమూర్తిని తాత్కాలికంగా నియమించారు.

హుకుంపేట, అరకుకేంద్రాల అభివృద్ధి శాఖ ఉద్యోగులుగా శ్రీయుతులు బి. రామలింగస్వామి, ఎం. శివాజీరావు గారలు నియమితులయినారు.

గొట్ట రిజర్వాయరు నిర్మాణపథకంలో పనిచేసే ఉద్యోగులకు అక్కడ వసతి సౌకర్యాలను చూచే డెప్యూటీ కలెక్టరుగా సెలవునుంచి వచ్చిన తరువాత శ్రీ బి. బాలకృష్ణమూర్తి పని చేస్తారు.

సెలవు పూర్తిఅయిన తరువాత కె. ఉమాపతి మిరియాలగూడెం డెప్యూటీ కలెక్టరుగా పనిచేస్తారు.

హైదరాబాదువార్తలు

గాంధీ వర్ధంతి సందర్భంలో శ్రీ జనార్దన హరిజన సంఘం ఆధ్వర్యాన బొగ్గులకుంటవద్దనుంచి ఊరేగింపు జరిగింది. అతరువాత శ్రీ వై. వి. నరసింహులు అధ్యక్షతన సభ జరిగింది. గాంధీజీ ప్రబోధాలను శ్రీ అజీజ్ బందీ అలీ వివరించారు.

* * *

సంస్కృత విశ్వకళా పరిషత్తును ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ గవర్నరు శ్రీ త్రివేదీకి వేదాంతివర్ధనీ సంస్కృత కళాశాల తరపున కిందటి నెల 28 న ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

* * *

నెల్లూరుజిల్లా నరసింగరావు పేటలో ప్రజల సౌకర్యానికి టెలిఫోన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

* * *

హైదరాబాదులోని ఇళ్ళలోని మంచినీటి కొళాయిలకు మీటర్లను 1957 డిసెంబరు 31 లోగా ఏర్పాటు చేసుకోడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

* * *

"ది ఫెంజింగ్ సెనర్ ఆఫ్ ది స్టేట్" "ది సైకాలజీ ఆఫ్ క్రియేటివ్ ఆర్టిస్ట్" అనే అంశాలపై ఈ నెల 7, 8 తేదీలలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఆగ్‌బరన్ ప్రసంగిస్తారు.

* * *

సైనికశాఖలో చాలా సిపాయి సూపర్వైజరు ఉద్యోగాలు ఖాళీ అవుతున్నవనీ, వాటిలో కొవలనివారు "సైన్యదారు బాదు కేంద్ర సిపాయిల సంఘానికి" వ్రాయాలనీ, ఆ మండలి అధికారులు ప్రకటిస్తున్నారు.

ప్రపంచానికి వెలుగు బాట ఆధ్యాత్మిక శ

మంత్రిచే ఆధ్యాత్మ రామాయణ గ్రంథావిష్కరణ

కాకినాడ, జనవరి 30: విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు మొన్న ఆధ్యాత్మ రామాయణ గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ ప్రపంచ వినాశనానికి దారి తీస్తున్న నేటి పరిస్థితులకు ఒక వెలుగు బాట చూపించి ప్రజల మనో వికాసానికి, మానవకోటి సర్వతో ముఖాభివృద్ధికి దోహదమివ్వగలది భారతీయ ఆధ్యాత్మిక శక్తి మాత్రమేనని చెప్పారు. గ్రంథ వ్యాఖ్యాత శ్రీ పురాణపండ రామమూర్తిని అభినందించారు. శ్రీ రామమూర్తిపట్ల తమ ప్రాంత